


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖ సిటీ

సోమవారం 1 జనవరి 2018

ఫుల్ జోష్..

- మిన్నంటిన నూతన సంవత్సర వేడుకలు
- కేరింతలతో స్వాగతం
- కిటకిటలాడిన సాగరతీరం 13





సంక్షిప్తం


సరస్ ఉత్పత్తులను తిలకిస్తున్న సినీ హాస్య నటుడు గౌతంరాజు

సరస్‌ను సందర్శించిన ప్రముఖులు

ఎంవీపీకాలనీ, డిసెంబర్ 31: అఖిల భారత డ్వాక్రా బజార్ సరస్-2017కు నగరవాసులనుంచి విశేష స్పందన లభిస్తోంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన స్వయం సహాయక సంఘాల బృందాల ఉత్పత్తులను తిలకించేందుకు ప్రతిరోజు ప్రముఖులు సందర్శిస్తున్నారు. ఆదివారం శాసనమండలి సభ్యుడు పీవీఎన్ మాధవ్ డ్వాక్రా ఉత్పత్తులను తిలకించి స్వయం సహాయక బృందాల సభ్యులను అభినందించారు. ప్రముఖ సినీ హాస్యనటుడు గౌతంరాజు ఆదివారం డ్వాక్రాబజార్‌లో సందడి చేశారు. పలు స్టాళ్లలో ఏర్పాటుచేసిన వస్త్రాలు, ఆహారపదార్థాలు, హస్తకళావస్తువులను ఆయన ఆసక్తిగా తిలకించి కొనుగోలు చేశారు.


ప్రదర్శనలోని వస్త్రాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

చేనేత హస్తకళా మేళా ప్రారంభం

ఎంవీపీకాలనీ, డిసెంబర్ 31: మనదేశ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో వారసత్వ కళలకు జీవం పోస్తూ హస్తకళాకారులు రూపొందిస్తున్న ఉత్పత్తులకు అందరి ప్రోత్సాహం అవసరమని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఆదివారం ఎంవీపీకాలనీలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కళాభారతి చేనేత, హస్తకళా మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనల ద్వారా దాదాపు వందమంది, పరోక్షంగా వందలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతాయన్నారు. కళాభారతి హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్‌లూమ్స్ ఆర్టిసన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జెల్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో కళంకారి, ఖాదీ వస్త్రాలు, హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరలు, బెంగాలీ కాటన్ చీరలు, చేబ్రోలు ఖాదీ వస్త్రాలు, మంగళగిరి చీరలు, బ్లౌజ్ మెటీరియల్స్ తదితరమైన వాటితోపాటు కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు, ఇమిటేషన్ జ్యూయలరీ, కళాత్మక ఆభరణాలు ఉన్నాయన్నారు.


కప్పస్తంభం వద్ద మొక్కుతున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి దంపతులు, తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, డిసెంబర్ 31: వరాహలక్ష్మీనృసింహస్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి దంపతులు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కె.రామకృష్ణారావు, కేంద్ర హోంశాఖ కార్యదర్శి బిపిన్ బెహరి తదితరులు ఉన్నారు. దేవాలయ ఏఈవో ఆర్వీవీఎస్ ప్రసాద్, పర్యవేక్షణాధికారి వైవీ రమణ ప్రముఖులకు సాదర స్వాగతం పలికారు. ఆలయ కప్పస్థంభ ఆలింగనం చేసుకున్న ప్రముఖుల గోత్ర నామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనాలీయగా అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

అడివివరం సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా

సింహాచలం, డిసెంబర్ 31: అడివివరం సహకార పరపతి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఉదయం తన నివాసంలో మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ అడివివరం సహకార సంఘం కొత్త సంవత్సరంలో మరెందరికో ఆర్థికంగా సహాయ సహకారాలను అందిస్తూ ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘ పాలకమండలి అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, డైరెక్టర్లు కోరాడ ఈశ్వరరావు, ఎర్రా వరంబాబు, లోగీశ గణేష్, సీనియర్ తెదేపా నేత గుసిడి శంకరరావు, పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న డీఈవో లింగేశ్వరరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 31 : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) డైరీ, జీవో పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన జీవో పొందుపరచడంతో ఈ పుస్తకం ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎంఈవో సాంబశివరావు, జిల్లా కామన్ పరీక్షల బోర్డు కార్యదర్శి శివాజీ, ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.పైడిరాజు, ఎం.వి.కృష్ణకుమార్, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏకపాత్రాభినయ పోటీలు

విశాఖపట్నం, డిసెంబర్ 31 : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఉత్తరాంధ్ర పౌరాణిక పద్య నాటిక కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జనవరి ఒకటి ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకు ఏకపాత్రాభినయ పోటీలు, యుద్ధ సన్నివేశాలు జరగనున్నాయని సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు కళాభారతి ఆడిటోరియంలో జరగనున్నాయి.

కోదండ రాముడిగా అప్పన్న దర్శనం



మాడవీధుల్లో తిరువీధి

సింహాచలం, డిసెంబర్ 31: వరాహలక్ష్మీ నృసింహస్వామి తమ భక్తులకు ఆదివారం సాయింత్రం కోదండ రాముడిగా దర్శనమిచ్చాడు. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి నుంచి పది రోజుల పాటు జరుగు వార్షికోత్సవాలైన రాపత్తు ఉత్సవాలలో భాగంగా మూడవ రోజున స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఒక చేతిలో విల్లు, మరొక చేతిలో ధనుస్సు . దరించిన శ్రీరామచంద్రమూర్తిగా నయనాందకరంగా అలంకరించారు. కర్రి సీతారామాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు అలంకరించారు. ఉత్సవంలో భాగంగా ఒక పల్లకిలో నలుగురు ఆళ్వార్లను, వేరొక ముత్యాల పల్లకిలో రాముడిగా అలంకారంలో సింహగిరి మాడ వీధుల్లో మంగళ వాయిద్యాలు, వేదపఠనాలు, భక్తుల హరి నామస్మరణల నడుమ వైభవంగా ఊరేగించారు. మార్గం పొడవునా పలువురు భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు.

15న బౌద్ధ మేళా

ఆశీల్‌మెట్ట: అనకాపల్లిలో గల బొజ్జన్న కొండ బౌద్ధారామం వద్ద బౌద్ధమేళా జనవరి 15న నిర్వహిస్తున్నామని విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకూ జరుగుతాయని తెలిపారు.

బౌద్ధ పతాకావిష్కరణ భగవాన్ బుద్ధుని చరిత్ర, పుస్తకావిష్కరణ, బౌద్ధ సాహిత్య పుస్తకాల విక్రయాలు, నూతన బుద్ధుని క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని వివరించారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు

మధురవాడ: ఇక్కడి శిల్పారామంలో ఆదివారం ఏపీ భాషాసాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ నిర్వహించిన ఆనందలహరి నృత్యప్రదర్శన అలరించింది. సిద్దేంద్ర నృత్యకళాక్షేత్రం, వేదగాయత్రి సంగీతనృత్య కళాక్షేత్రం కళాకారులు నృత్యాలు ప్రదర్శించారు.



ఉత్తమ కవులకు పురస్కారాలు

భీమునిపట్నం, డిసెంబర్ 31: భీమిలికి చెందిన రెయ్యి వీరాస్వామి స్మారక సంస్థ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు ఆదివారం పురస్కారాలు అందించారు.

భీమిలి ఎన్జీవో హోంలో జరిగిన ఈ సమావేశానికి ఆలిండియా రేడియో అనౌన్సర్ బి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు ఉత్తమ పురస్కారాన్ని పొందిన ఎ.గోపీనాథరావును కవులు, రచయితలు వీరాస్వామి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి రూ.5వేల నగదు బహుమతి అందించారు అతనితో పాటు మరో ఎనిమిది మంది కవులను కూడా సన్మానించారు.

అనంతరం ఆర్.సన్నీవిజయకృష్ణ రాసిన కవితా సంపుటిని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రెయ్యి ఆదినారాయణ, మండలాధ్యక్షురాలు వై.కృష్ణవేణి, జి.వి.అప్పారావు, ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



భీమిలిలోని మిఠాయి దుకాణంలో రద్దీ

న్యూ ఇయర్ జోష్

- రద్దీగా మారిన దుకాణాలు
- రంగవల్లులు తీర్చిదిద్దిన మహిళలు
- హోటళ్లలో ప్రత్యేక ఆఫర్లు

భీమునిపట్నం, డిసెంబర్ 31: భీమిలిలో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి ప్రజలు ఆనందోత్సాహాలతో కార్యక్రమాలు సిద్ధం చేసుకున్నారు. పట్టణంలోని మహిళలు ఇళ్లముందు రంగురంగులతో నూతన సంత్సరాని 2018కి స్వాగతం, 2017కి వీడ్కోలు పలుకుతూ రంగవల్లులు తీర్చిదిద్దారు. అలాగే, న్యూ ఇయర్ కేకుల కొగుగోలుతో పట్టణంలోని స్వీట్స్, బేకరీ దుకాణాలు రద్దీగా మారాయి. రంగుల దుకాణాల వద్ద కూడా రద్దీ కనిపించింది. అలాగే, నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి అక్కార్ హోటల్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న ది భీమిలి రిసార్ట్సులో(భీమిలి నోవాటెల్) న్యూ ఇయర్స్ ఈవ్ పేరిట పార్టీ ఏర్పాటు చేశారు. యువత డిజె సౌండ్స్ సిస్టమ్స్‌లో కేరింతలు కొడుతూ నృత్యాలు వేశారు. ఇక్కడ అన్‌లిమిటెడ్ బఫే డిన్నర్, డ్రింక్స్‌ను ఆఫర్ ఇచ్చారు. ఎంతో ఆనందంగా గడిపారు. అలాగే, మంగమారిపేట గేమింగ్ కార్నివాల్‌లో కూడా హ్యాపీ న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమిలి వాసవి కల్యాణ మండపంలో ఆర్య వైశ్యులు కుటుంబాలతో సహా నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చర్చిలలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రార్థనలు చేశారు.

అప్పన్న నిత్యాన్నదానానికి విరాళం

సింహాచలం,డిసెంబర్31: వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన రామిశెట్టి శేషగిరిరావు దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఉదయం దేవస్థానం అన్నదాన విభాగం సహాయ కార్యనిర్వాహణాధికారి కేకే రాఘవకుమార్‌కు అందజేశారు.

అప్పికొండ వీధి ప్రజలకు న్యాయం జరిగేవరకూ పోరాటం

భీమునిపట్నం, డిసెంబర్ 31: భీమిలి జోన్ అప్పికొండ వీధి ప్రజలకు న్యాయం జరిగే వరకూ నాగవంశం సంక్షేం సంఘం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుగత నర్సింగరావు అన్నారు.

అప్పికొండవీధిలో బాధిత కుటుంబాలను ఆదివారం ఆయన కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఏన్నో దశాబ్దాలుగా విజయనగరం మహారాజా వారి స్థలంలో సుమారు 164 కుటుంబాలు నివశిస్తున్నాయని, పక్కాగృహాలు కూడా నిర్మించుకోవడం జరిగిందన్నారు. అయితే, భీమిలి బిల్డర్స్ వారు సంబంధిత స్థలం కొనుగోలు చేసుకున్నామని తక్షనం వీరందరినీ స్థలం ఖాళీచేయమని బెదిరింపులకు పాల్పడుతున్నారని, యిది సమంజసం గాదన్నారు. ప్రధానంగా, ఈ స్థలం ఖాళీగావుందని తప్పుగా చేసిన రిజిస్ట్రార్‌పై తొలుత చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారు. అలాగే, భవన నిర్మాణకూలీలుగా పనిచేసుకునే ఈ నిరుపేదలకు ప్రభుత్వమే సంబంధిత స్థలాన్ని విజయనగరం మహారాజా వారి నుంచి తీసుకుని నిరుపేదలకు గృహాలు క్రమబద్ధీకరించాలని ఆయన కోరారు.

అయితే, అంతవరకూ కోర్టుద్వారా ఈ సమస్యపై న్యాయపోరాటం చేయడానికి తమ సంఘం అన్ని ఆర్థికపరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాగవంశం సంక్షేమ సంఘం నాయకులు గాడు సన్యాసినాయుడు, అప్పికొండ అప్పలనాయుడు. కనకల అప్పలనాయుడు, అప్పికొండ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు భీమిలి సన్‌స్కూల్ విద్యార్థిని

భీమునిపట్నం, డిసెంబర్ 31: భీమిలి ది సన్ స్కూల్ విద్యార్థిని కొయ్య రేవతి జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో విశాఖ జిల్లా జట్టు తరఫున ఈమె గోల్ షూటర్‌గా పాల్గొని పది గోల్స్ వేసింది. దీంతో జనవరి 3న ఢిల్లీలో జరిగే నేషనల్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైందని ఆ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆమె ఢిల్లీ బయలుదేరుతున్న సందర్భంగా, ఆ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమెను, కోచ్ పూతి అరుణ్‌కుమార్‌లను ఆయన అభినందించారు.

అ'పూర్వ' కలయిక



సింహాచలం,డిసెంబర్31: సింహాచల దేవస్థానం హైస్కూల్‌లో 1992-93లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం ఆదివారం స్కూల్ ఆవరణలో కలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు.

భైరవ స్వామి ఆలయ రోడ్డు నిర్మాణానికి వినతి

సింహాచలం,డిసెంబర్31: వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం ఉపాలయం, సింహాచలం గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో కొలువుదీరి ఉన్న భైరవస్వామి దేవాలయానికి రోడ్డు నిర్మాణం చేపట్టడంలో సహకరించాలని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధ రాఘవరావుకు టీడీపీ విశాఖ అర్బన్‌జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, పార్టీ 72వ వార్డు అధ్యక్షులు పి.వి. నరసింహం ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేయాలని నేతలు మంత్రిని కోరారు.



మంత్రి రాఘవరావుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ముగ్గురిని కాపాడిన కమ్యూనిటీ గార్డులు



ప్రమాదానికి గురైన విద్యార్థులను కాపాడుతున్న కమ్యూనిటీ గార్డులు

సాగర్‌నగర్: రుషికొండ సముద్రతీరంలో ఆదివారం స్నానాలకు దిగి ప్రమాదానికి గురైన ముగ్గురు విద్యార్థులను కమ్యూనిటీ గార్డులు రక్షించారు. వివరాలిలా ఉన్నాయి... రుషికొండ తీరానికి పోతిన మల్లయ్యపాలెం నారాయణ కళాశాల నుంచి పది మంది ఇంటర్ విద్యార్థులు విచ్చేశారు. వీరంతా సముద్రస్నానాలు చేస్తుండగా కెరటాల తాకిడికి ముగ్గురు విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారు. విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ గార్డులు వెంటనే సముద్రంలోకి దిగి దేవా, రాజేష్, రాజ్‌కుమార్, ప్రవీణ్‌రాణా, కునాల్, నాయక్‌లను రక్షించారు.వీరికి కమ్యూనిటీ గార్డులు కౌన్సిలింగ్ ఇచ్చి విడిచిపెట్టారు.

మత్స్యకారుల వలకు చిక్కిన ఆళ్లరొయ్యి

సాగర్‌నగర్: ఇక్కడి తీరంలో మత్స్యకారులు ఆదివారం విసిరిన వలకు అరుదైన ఆళ్ల రొయ్యి చిక్కింది. ఆర్.యోగి అనే మత్స్యకారుడి వలకు ఈరొయ్యి చిక్కింది. ఈరొయ్యి కిలో వెయ్యి నుంచి రూ.15వందల వరకు ధర పలుకుతుంది. ఇవి సముద్రంలోని రాళ్లమధ్య ఉంటాయి. మత్స్యకారుల చేతి వలలకు మాత్రమే ఇవి చిక్కుతాయి. పెద్దపెద్ద మీసాలతో రాతి వర్ణంలో ఉన్న ఈరొయ్యి ని సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.



ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

» వేడుకల్లో పాల్గొన్న స్టీల్‌ప్లాంట్ సీఎండి, డైరెక్టర్‌లు, కార్మిక సంఘ నాయకులు



అలరిస్తున్న పాశ్చత్య నృత్య ప్రదర్శన

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబర్ 31: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని రెండు క్లబ్‌లు, అంబేడ్కర్ కళాక్షేత్రం, ఆంధ్రకేసరి కళాక్షేత్రాల్లో నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాక్షేత్రంలో ట్రెండి నైట్ పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యదర్శి అశోక్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో ఫ్లైసౌండ్, ప్రోపర్టి డ్యాన్స్, రోబోటిక్ డ్యాన్స్, స్ప్రింగ్ డ్యాన్ కార్యక్రమాలు నిర్వహించారు.

● ఆంధ్రకేసరి తతకళాక్షేత్రంలో ఎనర్జిటిక్ వెస్ట్రన్ డ్యాన్స్, బాక్సర్ కిరణ్ ప్రత్యేక డ్యాన్స్, లైవ్ డిజే, నేపథ్య గాయకులు మానస, లోకేష్ చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యదర్శి కేవీ గౌరీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

● స్టీల్‌క్లబ్‌లో నేపథ్య గాయకులు మోహన, ధనుంజయ, శివ మిమిక్రి మస్తీ పేరుతో నిర్వహించిన పలు కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యదర్శి విద్యుత్‌కుమార్ వర్మ ఆధ్వర్యంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు జరిగాయి.

●ఉక్కునగరం క్లబ్‌లో నేపథ్య గాయని మాధూరి ప్రధానంగా సంగీత కార్యక్రమంలో ఆర్‌వీవీ.సత్యనారాయణ, వాయిస్ ఆఫ్ వైజాగ్ విన్నర్ అఖిల, సునిల్‌తోపాటు పాశ్చత్య సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా వేడుకల్లో స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్, డైరెక్టర్‌లు కేసీ దాస్. వేణుగోపాల్, పీసీ మహాపాత్ర, పీకే రథ్, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, నాయకులు ఎన్.రామారావు, డి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి తిరువీధి ఉత్సవం

పెందుర్తి, డిసెంబర్ 31: వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వరుని ఆలయంలో ధనుర్మాస మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి తిరువీధి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.

ప్రత్యేక అలకంరణ చేసిన గోదాదేవి ఉత్సవమూర్తిని ముత్యాల పల్లకీలో ఆశీనులుచేసి గర్భాలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణలతో గోదాదేవి తిరువీధి ఉత్సవం చేశారు. తొలుత తిరుప్పావై పారాయణం పఠనం చేశారు.ఆలయ ప్రధానార్చకులు మహర్తి, రామానాజుచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారికి పూజలు చేశారు.



వెంకగ్రిరి ఆలయంలో గోదాదేవికి తిరువీధి ఉత్సవం

ANDHRA JYOTHI CLASSIFIEDS — New Year New Collections 2018

AGRI BUSINESS

★ భోగి, సంక్రాంతి పండగకు ప్రకృతి సిద్ధంగా తయారుచేయబడిన ఆవు పాలు, పేడ, పిడకలు మా వద్ద లభించును. మద్రిపాలెం, పోస్టాఫీసు రోడ్డు. సంప్రః 6281591801, 9346333239

AJV_440412

నూతన సంవత్సర శుభాకాంక్షలు
మొక్కల నర్సరీ
ఈకో ఫ్రెండ్స్
అన్ని రకాల మొక్కలు లభించును. ఎవెన్యూ మొక్కలు, పళ్ళ,పూల మొక్కలు, బోనసాయి మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్, గార్డెన్ మెయింటెనెన్స్ మా ప్రత్యేకత.
జాజి పందిరి ఔషధ చేనేతలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, చిరుధాన్యాలు, మట్టిపాత్రలు లభించును.
9848311236
9246651236

CATERING

మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
కనకమహాలక్ష్మి
కేటరింగ్, ఈవెంట్స్ & లేడీస్ హాస్టల్
వివాహ శుభకార్యాలకు & ఇతర ఫంక్షన్లకు క్వాలిటీ ఫుడ్ కేటరింగ్ సదుపాయం కలదు.
K.S.ప్రసాద్ గారు
9247129764, 9346304680
మద్దిలపాలెం | గాజువాక

కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 HAPPY NEW YEAR
కన్నబాబు మాస్టర్
కనకదుర్గ కేటరింగ్
అన్ని శుభకార్యములకు హైజనిక్ క్వాలటి ఫుడ్ తో కేటరింగ్ చేయబడును.
39-34-8, ఉడాకోలనీ లాస్ట్ బస్టాప్, మాధవధార, విశాఖపట్నం-40.
ఫోన్స్: 9912246078
8106926655, 8374833751

BUSINESS OFFER

GOLD FINANCE

■ గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. **96427 96420, 96427 96421**

AJO_433414

☞ బంగారం బ్యాంకులలో & ఇతర ప్రైవేట్ సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : **99487 05090, 91605 55654**

AJB_442454

BEATY CARE

★ **Geethas Beauty Parlour.** Home Service available at Your Home. Contact: 9550436007.

AJV_SAMS

ELECTRONICS

TV REPAIRS

★ ఒక్క ఫోన్ కాల్‌తో మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్స్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856

AJV_440374

OLDAGE HOME

★ మదర్ గోల్డెన్ ఓల్డేజ్ హోమ్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలంగా మంచాన ఉన్నవారికి మా ఆశ్రమంలో భోజన, వసతి, డాక్టరు, నర్సు, ఆయా 24 గంటలు మీ ఇంటి వద్దకే మా ఆశ్రమ సేవలు లభించును. ✆ 9247245777, 9550831319

AJV_440373

నూతన సంవత్సర మరియు సంక్రాంతి 2018 శుభాకాంక్షలు
Senior Citizens Home
Elders Ashram | Medical Care
Home Care Services
• వృద్ధుల ఆశ్రమం • పెద్దల ఆసుపత్రి
• వైద్య సేవలు • ఫిజియోథెరపి
• మీ ఇంటివద్దకే మా ఆశ్రమం సేవలు
VUDA Layout, Near R&B Jn., Madhavadhara & Opp. Maszid, Murali Nagar, NGGO's Colony, VSP.
Cell : 9640428395
9704713010

ASTROLOGY

★ శ్రీ ఆనంద భవిష్యవాణి వారి 2018–19 సం॥లో మీ జీవితం ఎలా ఉంటుందో ఫోన్ కాల్ చేసి కనుక్కోండి. సంప్ర॥ 7702705299, 8500804925

AJV_440370

REAL ESTATE

FLAT FOR SALE

★ **2 B/R Deluxe Flats** 1000 sft. W/F, 30 Lakhs only. 3 B/R Deluxe Flats 1375 sft., S/F, N/F. Ready to Occupy. Madhurawada. Cont.: 9849397153

AJV_440699

PLOT FOR SALE

★ **VUDA Plots** & Duplex Houses in Gated Community "VENKATADRI TOWNSHIP" Nr. Tagarapuvalasa. Cont.: 98484 26532

AJV_440698

★ గవర్నమెంట్ & ప్రైవేట్ ఉద్యోగులకు సొంత ఇంటి స్థలం నిజం చేసుకొనేందుకు GGR INFRA ద్వారా మొదట రూ.1 లక్ష కట్టినవారికి మిగతా బ్యాంక్ ద్వారా ఆదా చేసుకొనే విధంగా భీమిలి/ తగరపువలస / విజయనగరం వంటి ప్రాంతాలలో VUDA అప్రూవ్డ్ PLOTS అన్ని సదుపాయాలతో అందిస్తుంది. సైట్ విజిట్ కొరకు సంప్ర: 70131 59518 / 86393 60832.

AJV_1528

★ శ్రీకాకుళానికి 5 కి.మీ. దూరంలో రాగోలు మెడికల్ కాలేజ్ వెనుక 90 గజాల స్థలం అమ్మకమునకు కలదు. (No Brokers). Cont.: 7288804329

AJV_440686

★ వేపగుంటకు 5 కి.మీ. రాంపురం దగ్గర S/F 220 చ॥గ॥ స్థలం అమ్మకం. గజం ధర 5500/– డైరెక్టు పార్టీస్ మాత్రమే. సంప్ర॥ 9849251768

AJV_440410

HOUSE FOR SALE

★ **344 sq.yds. Individual** House G+1 at Kailashnagar, Kanithi Road, Gajuwaka, Vizag. Fully Furnished & Car Parking. Cont.: 92466 72588

AJV_440697

★ పెందుర్తి - ప్రశాంతినగర్, పోర్ట్ కళ్యాణ మండపం ఎదురుగా వుడా 167 గ॥ S/F, 2 B/R, 30" రోడ్, కార్ పార్కింగ్‌తో కొత్త ఇల్లు అమ్మకం. సంప్ర॥ 88864 77499, 97035 47848

AJV_440694

LAND FOR SALE

★ MVR Consultancy నూతన సంవత్సర శుభాకాంక్షలతో.. 1.08 ఎకరా ల్యాండ్ కొత్తవలస దగ్గర, 1.88 ఎకరా మామిడితోట + 70 సెంట్లు మామిడితోట, 1.70 ఎకరా వ్యవసాయ భూమి, కిర్ల గ్రామం, అలమండ దరి అమ్మకానికి కలదు. సంప్ర॥ 9848372035

AJV_440408

HOUSE & PLOTS FOR SALE

★ **Smart City Vizag** Akkayyapalem లో 60 గజాల 2 ఫ్లోర్స్ ఇల్లు అమ్మకమునకు కలదు. No Brokers. Cont.: 72888 04329

AJV_440696

★ శ్రీకాకుళానికి 5 కి.మీ. దూరంలో రాగోల్ మెడికల్ కాలేజ్ వెనుక 90 గజాల స్థలం అమ్మకమునకు కలదు. No Brokers. Cont.: 72888 04329

AJV_440696

★ **Gajuwaka,** Pedagantyada లో 60 గజాల 2 Bed Room ఇల్లు అమ్మకమునకు కలదు. No Brokers. Cont.: 72888 04329

AJV_440696

★ **New Gajuwaka,** Ashok Nagar లో 1 BHK House అమ్మకమునకు కలదు. Rs. 6 Lakhs only. No Brokers. Direct Parties only. Cont.: 72888 04329

AJV_440696

TO-LET

★ **4 BHK 2400 sft.** in Reputed Gated Community, Semi Furnished Shriram Panorama Hills, Yendada, Madhurawada. Cont.: 9866225454

AJV_440700

SITUATION VACANT

WANTED

★ **Part / Full Time** Jobs Online Promotion for all Students, Employees, House Wifes for a free Demo & Training. Cont.: 7207414052

AJV_440369

★ **UBER Car** నడుపుటకు Car Driver కావలెను. Salary : 10,000/- ప్రతి ట్రిప్‌కి 10/– కమీషన్. గాజువాక ఏరియా వాళ్ళకి ప్రాధాన్యత. సంప్ర॥ 99598 99541

AJV_440682

➻ గుంటూరులోని ప్రముఖ హోటల్ నందు, హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన అనుభవం కలిగిన జనరల్ మేనేజర్ & అనుభవం కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఫోన్: 9502034999

AJG_443033

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

For Classifieds Contact :
9985406698

ఐదు నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు



త్యాగరాజ ఆరాధనోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖ-కల్చరల్, డిసెంబరు 31: త్యాగరాజ ఆరాధనోత్సవాలను జనవరి ఐదు నుంచి పదోతేదీ వరకు కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు కళాభారతి అధ్యక్షుడు సీఎస్ఎన్ రాజు తెలిపారు. కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదో తేదీన శ్రీత్యాగరాజస్వామి విరచిత శ్రీరామ వైభవం, సప్త వీణానాద సంగమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి నాద సుధార్ణవ డాక్టర్ అన్నవరపు రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఆరున ప్రముఖ గాయకులతో బృందగానం, ఏడున త్యాగరాజ కీర్తనలు,కృతులు, 8,9 తేదీల్లో త్యాగరాజ కృతులు బృందగానాలు ఉంటాయన్నారు. పదిన త్యాగరాజ ఆరాధనోత్సవాల ముగింపు కార్యక్రమం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆంజనేయ ఉత్సవం, హనుమాన్ చాలిసా, మంత్రపుష్పం ఉంటాయని రాజు తెలిపారు.

కార్యదర్శి జీఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ త్యాగరాజ ఆరాధనా ట్రస్ట్ ఏర్పడి పాతికేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో నాదస్వరం, క్లారినెట్, వయోలిన్, వీణ, ఫ్లూట్, మృదంగం వంటివి ఇందులో ఉంటాయని, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తారన్నారు. ట్రస్టీ గోపాలరావు మాట్లాడుతూ త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో పాల్గొనడం ఒక గుర్తింపుగా కళాకారులు భావిస్తున్నారన్నారు. సమావేశంలో మేనేజర్ మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

సిగ్నల్స్ అంతరాయం లేకుండా బీఎస్ఎన్ఎల్ ముందస్తు చర్యలు

విశాఖపట్నం, డిసెంబరు 31: భారత సంచార నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నూతన సంవత్సరం సందర్భంగా అర్ధరాత్రి 12 గంటలకు స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు ఒక్కసారిగా ఫోన్లు చేయడం వల్ల ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు బీఎస్ఎన్ఎల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టినట్టు బీఎస్ఎన్ఎల్ జిల్లా టెలికాం కార్యాలయం అదనపు జనరల్ మేనేజర్ అడమ్ తెలిపారు.

జిల్లాలో దాదాపు పది లక్షల వరకు బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్, సెల్‌ఫోన్లు పని చేస్తున్నాయని, వాటికి ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు సాంకేతిక సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టారన్నారు. ల్యాండ్‌లైన్, మొబైల్ ఫోన్ల జంక్షన్ జామ్ అవ్వకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అర్ధరాత్రి పన్నెండు గంటలకు ఒక్కసారిగా ఫోన్లు చేయడం వల్ల సెకన్ల పాటు నెట్‌వర్క్ బిజీ అని వస్తుందని... ఇప్పుడు అలాంటివి రాకుండా ఉంటాయని పేర్కొన్నారు.

మత్స్యకారులను ఎస్టీల జాబితాలో చేర్చాలి

మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి డిమాండ్

ఆశీల్‌మెట్ట, డిసెంబరు 31: మత్స్యకారులను ఎస్టీల జాబితాలో చేర్చాలని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఐదో రోజు రిలే నిరాహార దీక్షను కదిరి అప్పారావు ఆధ్వర్యలో నిర్వహించారు. వారికి మత్స్యకార కుటుంబాలతో పాటు వైసీపీ నాయకుడు తైనాల విజయకుమార్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్యకారులు రాష్ట్రమంతటా చేస్తున్న దీక్షలను ప్రభుత్వం గుర్తుంచాలని డిమాండ్ చేశారు. అనంతరం కదిరి అప్పారావు మాట్లాడుతూ తాము చేస్తున్న న్యాయమైన పోరాటానికి అనేక మంది మత్స్యకారుల మద్దతు ఉందని, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత నెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినా... ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోట నేతాజీ, బుద్దా నీలకంఠం, తెప్పల శాంతారామ్, పి.రాజశేఖర్, రమణ, కొమర అప్పలరాజు, కుంటుముచ్చు తాతారావు, పీసీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ జోష్



జోష్...జోష్...ఎక్కడ చూసినా ఉరకలేసిన ఉత్సాహం. ఎల్లెడలా ఎగసిపడిన సంతోషాల కెరటం... కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సందడి చేసిన జనోత్సాహం...అటు సాగరతీరం, ఇటు నక్షత్రాల హోటల్స్, కాలనీలు, వీధులు, అవీఇవీ అనిలేకుండా అన్నిచోట్లా ఒకటే సందడి. పలు కాలనీల్లోని వీధులు, అపార్ట్‌మెంట్లు రంగవల్లులతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు...ఇలా అన్ని వర్గాల్లోనూ ఒకటే సందడి. పలు ప్రాంతాల్లో సాయంత్రం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని అర్ధరాత్రి న్యూ ఇయర్ సందడి చేశారు. యువత ద్విచక్ర వాహనాలపై షికార్లు చేస్తూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



- ఉరకలెత్తిన ఉత్సాహం... నూతన సంవత్సర వేడుకల్లో సంతోషం
- పిల్లలు, పెద్దలు అంతా ఒక్కటై ఘనంగా వేడుకలు
- కాలనీల్లో వినూత్న కార్యక్రమాలతో ప్రత్యేక ఆకర్షణ









ఈ ఉషస్సులో...



ఆశల శిఖరం వైపు మరో అడుగు

- కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యాలు
- సంకల్ప బలమే విజయ రహస్యం
- ఎంత దూరమైనా తొలి అడుగుతోనే ప్రారంభం
- ప్రణాళికబద్ధమైన జీవితంతోనే రాణింపు
- రంగం ఏదైనా విజయానికి కావాల్సింది ఇదే
- అనుభవాలు భవిష్యత్తుకు పునాది కావాలి
- శ్రమిస్తేనే విజయం సొంతం అవుతుంది
- నూతన సంవత్సరంలో విజయాలు ఒడిసిపడదాం

ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం-గాజువాక, డిసెంబర్ 31: 'మనసు చంచలమైనది...మనిషి దానికి బానిస' అంటాడు ఓ భావుకుడు. ఇది వంద శాతం నిజమే. ప్రారంభంలో ఆశల శిఖరాన్ని ఊహించుకుంటాం. ముగింపు నాటికి పునాదుల వద్దే కుప్పకూలుతాం. ఎందుకిలా? అదే మనిషి బలహీనత. లక్ష్యాలు ఆకాశ యానం చేస్తుంటే వాటిని సాధించే ప్రయత్నం నేలపై పాకుతూ ఉంటుంది. ఇక మనిషి ఎగిరేదెప్పుడు? గమ్యాన్ని చేరేదెప్పుడు?. నూతన సంవత్సరంలోకి ప్రవేశించాం. మరో ఉషోదయానికి ఆహ్వానం పలికాం. సరికొత్త లక్ష్యాల చిట్టా సిద్ధంగా ఉంది. ఇక, సాధించడమే మిగిలింది. 'ఇప్పటి వరకు సమయాన్ని వృథా చేశాను. ఇకపై కొత్త జీవితానికి నాంది పలుకుతాను'... నూతన సంవత్సరం తొలిరోజు ఇటువంటి బాసలు చేసే వారు ఎందరో తారసపడతారు. తొంగిచూస్తే గత ఏడాది తొలి రోజు, అంతకు ముందు ఏడాది తొలి రోజు... అంతకు ముందు...ఇలా భీష్మించిన వారెందరో మధ్యలోనే అస్త్రసన్యాసం చేసిన విషయం బయటపడుతుంది. లక్ష్యాలను అటకెక్కించారని తెలుస్తుంది. మరో ఉషస్సు వరకు వాటిని మరుగున పడేస్తారు. లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేసేవారు కొద్దిమందే దర్శనమిస్తారు. నూతనత్వాన్ని గట్టిగా కోరుకున్నప్పుడే 'మార్పు' కనిపిస్తుంది. ఇందుకు చిత్తశుద్ధి ముఖ్యం. ఈ ఏడాదైనా పాత వైఫల్యాలను చాప చుట్టేద్దాం. సరికొత్త జీవితాన్ని ఆస్వాదించేందుకు మనసుపెట్టి పనిచేద్దాం. నవ్యాంధ్ర ఆర్థిక రాజధానిగా విరాజిల్లుతూ స్వచ్ఛతలో దేశంలోనే మూడో స్థానం సాధించిన విశాఖ నగర వాసులు నూతన సంవత్సర వేడుకలు రెట్టింపు ఉత్సాహంతో జరుపుకొన్నారు. కొత్త లక్ష్యాలకు, గమ్యాలకు నాంది పలికారు. ఎందరు విజేతలో, మరెందరు పరాజితులో కాలమే నిర్ణయిస్తుంది.

ఉషోదయం ఎప్పుడూ ఉత్సాహాన్నిస్తుంది. సరికొత్త ఆశల్ని, కొంగొత్త ఆలోచనలను ప్రోది చేస్తుంది. అడుగు వేసేందుకు ప్రేరణ అవుతుంది. తొలి అడుగులో తడబాటు సహజం. నిలదొక్కుకోవడమే తొలి విజయం. జీవితం పూలపాన్పు కాదు... అలా అని కష్టాలు, కన్నీళ్లే జీవితం కాదు. ఆటు పోట్లు సహజం. ఎదురీదినప్పుడే రాటుదేలుతాం. ఓడిపోయినప్పుడే ఓటమికి కారణాలు తెలుస్తాయి. గెలవాలన్న కసి పెరుగుతుంది. గెలిచేందుకు పోరాడుతాం. ఓటమికి కుంగిపోనక్కర్లేదు. అది గెలుపునకు బాట చూపిందని భావిస్తే చాలు. అప్పుడే జీవితాన్ని గెలవగలం. నూతన సంవత్సరంలో మరో ఉషస్సుకు ఆహ్వానం పలుకుతున్నాం. ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలు, ప్రణాళికలు...కళ్లముందు సాక్షాత్కరిస్తాయి. వదులు కోవాలనుకునేవి కొన్ని, ఒడిసిపట్టు కోవాలనుకునేవి మరికొన్ని...ప్రారంభంలో ఉత్సాహం తొణికిసలాడుతుంది...ఆ ఉత్సాహాన్ని కొనసాగించాలి. లక్ష్యాన్ని చేరుకోగలగాలి. దేనికైనా సంకల్ప బలమే ముఖ్యం. అప్పుడే జీవితంలో ఉషస్సు. హ్యాపీ న్యూ ఇయర్.



ఈ ఏడాది మన గమ్యం ఏమిటి?

నూతన సంవత్సరంలో అడుగు పెట్టిన తొలిరోజే గడచిన ఏడాది ఏం చేశాం, ఏం సాధించాం, ఏం చేద్దామనుకున్నాం, ఎంతవరకు లక్ష్యాన్ని చేరుకోగలిగాం అన్న దానిపై ముందు నిజాయితీగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. మనం అనుకున్న వాటిని సాధించేందుకు ఎంత నిజాయితీగా ప్రయత్నించాం అన్నది ముఖ్యం. ఏదీ బలవంతంగా అదుపులో ఉంచుకోలేం. మనసు కట్టడి చేసుకుని మనిషిగా బతకడానికి ప్రయత్నించడం వృథా. మనసుపెట్టి ఆలోచించి మానసికంగా మార్పును ఆశిస్తూ సాధించే ప్రయత్నం జరగాలి. 'ఈ రోజు నుంచి మద్యం మానేస్తాను, చెడు అలవాట్లకు దూరంగా ఉంటాను, బద్ధకం వీడి అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటాను' ఇలా ఎన్నో ప్రతిజ్ఞలు చేయడం, రెండు మూడు రోజులు పాటించడం, ఆ తర్వాత పక్కన పెట్టేడయం వంటి ప్రయత్నాలు ఎన్నిసార్లు చేసినా వృథా ప్రయాసే అవుతుంది.

ప్రణాళిక తప్పనిసరి

జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలంటే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పర్చుకుని ముందుకు సాగాలి. ఫలితాలను ఆశించడం కంటే లక్ష్యానికి అనుగుణంగా స్పష్టమైన విధానంతో ముందుకుసాగడం ముఖ్యం. అప్పుడే విజయం చేరువవుతుంది. ఉద్యోగం, వ్యాపారం...ఇలా రంగం ఏదైనా సరైన విధానాన్ని అవలంబించాలి. లక్ష్యాలకు అనుగుణంగా చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. లక్ష్యసాధనకు శక్తియుక్తులన్నీ వినియోగించినప్పుడు విజయం సులువవుతుంది. కొత్త అలవాట్లకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా జీవితాన్ని తీర్చిదిద్దుకోవచ్చు. దైనందిన కార్యక్రమాలకు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడంతో ఇందుకు నాంది పలకాలి. అనవసర విషయాలపై దృష్టి తగ్గించడం (ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ వినియోగం వంటివి), శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంచే వ్యాయామం, యోగా, మెడిటేషన్, ప్రాణాయామం వంటి వాటిపై దృష్టిసారించడం మంచి ఫలితాలను ఇస్తుంది. జీవిత్నాన తీర్చిదిద్దుకునే అవకాశం వస్తుంది.







అడవిని ఆదర్శంగా తీసుకోవాలి

సమర్థత పెరగాలంటే అడవిని ఆదర్శంగా తీసుకోవాలి. మనల్ని మనమే తీర్చిదిద్దుకునే శక్తిసామర్థ్యాలు అలవడాలి. అప్పుడే జీవితంలో విజయం సాధించగలం. లక్ష్యం అనే తీరాన్ని చేరుకోగలం. సమర్థత పెరగాలంటే ప్రతి చిన్నపని పద్ధతి ప్రకారమే జరిగేలా చూసుకోవాలి. ఉదాహరణకు కష్టపడి తయారు చేసుకున్న ఉద్యానవనానికి, ప్రకృతి పోషణలో పెరిగిన అడవిని తీసుకోండి. ఉద్యానవనాన్ని నెలరోజులు పట్టించుకోకుంటే అందులో మొక్కలు నాశనం అయిపోతాయి. వనం కళ తప్పుతుంది. ఆకర్షణ కోల్పోతుంది. కానీ అడవులు అలా కాదు. కీకారణ్యమైనా తనంతట తానే ఎదిగే సామర్థ్యాన్ని అలవర్చుకుంటుంది. ఎండయినా, వానైనా ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా తనను తాను మార్చుకుంటూ అస్థిత్వాన్ని కాపాడుకుంటుంది. మనిషికి ఈ నిలకడ తనం అవసరం.

ఈ నియమాలు పాటించండి

- ఆదాయానికి మించి ఖర్చు చేసే ప్రయత్నం చేయవద్దు. అది ఎప్పటికైనా ముప్పు. జీతం కంటే ఖర్చు ఎప్పుడూ తక్కువగా ఉండేలా చూసుకోవాలి.
- నెలవారీ ఖర్చు పద్దు రాసుకోవడం అలవాటుగా మార్చుకోవాలి. దీనివల్ల వృథా ఖర్చులు తెలుస్తాయి. మన డబ్బే కదా అనుకోవద్దు. దేనికైనా 'లెక్కుండాలి'.
- పొదుపు సూత్రం అలవాటు చేసుకోవాలి. ఇప్పటి వరకు ఈ అలవాటు లేకుంటే ఈ రోజు నుంచి ప్రారంభించండి.
- అప్పుతో ముప్పని తెలుసుకోవాలి. అత్యవసరం, తప్పని పరిస్థితుల్లో తప్ప దూరంగా ఉండడమే బెటర్. అప్పు చేయాల్సి వస్తే తీర్చే మార్గాలను గుర్తు పెట్టుకుని చేయాలి.
- డబ్బుతోపాటు ఆరోగ్యం చాలా ముఖ్యం. సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన చిట్కాలు పాటించాలి. అనారోగ్య సమస్య తలెత్తితే అశ్రద్ధ చేయకుండా వైద్యుని సంప్రదించాలి.

స్వేచ్ఛగా ఆలోచించాలి

సహజంగా మానవునిలో ఓ రకమైన ఆలోచన ఉంటుంది. ఉదయాన్నే నిద్రలేవాలి. ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదు. అబద్ధాలు ఆడకూడదు. ఏం తినాలి, ఏం తినకూడదు, ఎలా ఉండాలి...ఇలా సవాలక్ష ఆలోచనలు చేయడం సహజం. వీటినే కచ్చితంగా చేయాలనుకోవడం, ఇందుకోసం ఒత్తిడికి లోనుకావడం వల్ల సత్ఫలితాలు రావు. పైగా కొన్ని నియమాలు, అలవాట్లు రానురాను చిరాకు తెప్పించి చికాకు కలిగిస్తాయి. ఓ బానిసత్వ పరిస్థితి అనుభవిస్తున్నామన్న భావన కలుగుతుంది. అవే పనులు మనసుపెట్టి మంచిచెడుల విచక్షణ మేరకు చేస్తే మేలు కలుగుతుందని భావిస్తే పని సక్రమంగా సాగుతుంది. పద్ధతులు, నియమాల్లో చిక్కులు ఎదుర్కోవాల్సిన పనిలేదు. ఖైదీలను చూడండి. జైలులో అంతా పద్ధతి ప్రకారమే జరుగుతుంది. తినడం, పడుకోవడం, పని చేయడంలో సమయపాలన కచ్చితంగా అమలవుతుంది. జీవితం ఓ పద్ధతిగా సాగిపోతుంది. కానీ ఖైదీలకు ఆ జీవితం తృప్తి ఇవ్వదు. ఎందుకంటే వారి మనసు స్వేచ్ఛ కోరుకుంటుంది. తప్పుచేసి జైలు జీవితాన్ని అనుభవించడం వల్ల స్వేచ్ఛ కోల్పోయామన్న భావన కలుగుతుంది. ఇది వారిలో మార్పునకు దోహదపడుతుంది. ఆస్తిపాస్తులు లేకపోవడమే కాదు, స్వేచ్ఛ లేకపోవడం కూడా సమస్యే. ఏ విషయంలోనైనా ఇలా ప్రాక్టికల్‌గా, సహజత్వం ఉట్టిపడేలా ఆలోచనలు ఉన్నప్పుడు మంచి ఫలితాలు వస్తాయి.



చిరు దీపం వెలిగించండి

చీకటిని చూసి భయపడాల్సిన అవసరం లేదు. వెలుగు కోసం ప్రయత్నించడం ముఖ్యం. ఎంతటి చిమ్మచీకటినైనా తొలగించే శక్తి వెలుగుకు ఉంది. గదిలో చీకటి ఉందనుకుందాం. దాన్ని బయటకు పంపించాలని ప్రయత్నించడం పిచ్చితనం అవుతుంది. ఆ చీకటిని తలగించేందుకు ఓ చిన్న దీపం వెలగించాలన్న ప్రయత్నం తెలివిని తెలియజేస్తుంది. పనుల విషయానికి వచ్చినా ఇదే వర్తిస్తుంది. ఆటుపోట్లకు భయపడి పారిపోనక్కర్లేదు. ఎప్పుడూ మన ధ్యాసపై దృష్టిపెట్టాలి. నిత్యం స్పృహలో ఉండడం అంత తేలికకాదు. జాగ్రత్తగా ఉండకుంటే ప్రమాదంలో పడతామన్న భావన నిత్యం వెంటాడుతుంటే అనునిత్యం స్పృహలో ఉంటాం. విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు...ఇలా వర్గమేదైనా అందరినీ వేధిస్తున్న సమస్య ఒత్తిడి. మానసిక రోగాలకు ప్రవేశ ద్వారం ఒత్తిడి. ఒత్తిడి బారిన పడుతున్న వారు అందుకు కారణాలు అన్వేషించి బయటపడే ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా వృత్తిపరమైన, విద్యాపరమైన ఒత్తిడికి గురవుతున్న వారు వాటి నుంచి బయటపడేందుకు అవసరమైన మార్గాలకు చేరువ కావాలి.




ఆత్మ విమర్శ మంచిదే



కొత్త ఏడాదిలో సరికొత్తగా చేయాలని భావిస్తున్నారంటే దానిని ఆత్మ విమర్శగానే భావించాలి. ఇప్పటి వరకు అనుభవిస్తున్న జీవితం, చేస్తున్న పనుల్లో మార్పు రావాలని భావించడం వల్లే ఇటువంటి నిర్ణయం తీసుకుంటారు. కొత్త ఏడాదిలో కొత్త లక్ష్యాలను ఏర్పర్చుకోవడంతోపాటు గత ఏడాది అనుకున్న వాటిని ఎంత మేరకు సాధించామన్న విషయాన్ని కూడా మననం చేసుకోవాలి. వ్యక్తిగతంగా, సామాజికంగా, కుటుంబ పరంగా ఏం చేస్తున్నామన్న విషయాన్ని గుర్తుంచుకుని వాటికి అనుగుణంగా ప్రణాళికతో కొత్త ఏడాది ప్రారంభిస్తే విజయం సాధించేందుకు అవకాశముంది.

- డాక్టర్ పి.వి.సుధాకర్,
ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్






పుష్ప ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు

ఘనంగా ముగిసిన పుష్ప ప్రదర్శన

సిరిపురం, డిసెంబర్ 31 : విశాఖ ఉత్సవాలను పురస్కరించుకుని వుడా పార్కు ఎంజీఎం పార్కులో నిర్వహించిన పరిమిళ పుష్ప ప్రదర్శన ఆదివారం ఘనంగా ముగిసింది. ఆఖరి రోజు అధిక సంఖ్యలో సందర్శకులు ఈ ప్రదర్శనను తిలకించారు. దేశ, విదేశాలకు చెందిన పలు పుష్పజాతులను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. చివరి రోజు సందర్శనలో బెంగళూర్‌కు చెందిన పలు పుష్పలు సందర్శకులను ఆకట్టుకుంది. కాగా ఉదయం నుంచి రాత్రి వరకు పుష్పప్రదర్శనకు సందర్శకుల తాకిడి నెలకొంది.

ఎంత పే...ద్ద కంద దుంపో..!



గుంటుకొత్తూరు (చీడికాడ), డిసెంబర్ 31: కోనాం శివారు గుంటుకొత్తూరు గ్రామంలో గుమ్మడి కాయంత కంద దుంప పండింది. పప్పల గంగునాయుడు పొలంలో పండించిన ఈ దుంప దాదాపు 15 కిలోల బరువు ఉంది.

దుంపను ఇద్దరు మహిళలు కష్టంగా పట్టుకుని వస్తుండగా 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కింది. దీన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

చర్చిల్లో న్యూ ఇయర్ సందడి

జ్ఞానాపురం, డిసెంబర్ 31: నగరంలోని పలు చర్చిల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2018వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ భక్తి గీతాలు ఆలపించారు. జ్ఞానాపురం పునీత పేతురు ప్రధాన దేవాలయంలో రెవరెండ్ ఫాదర్ సీహెచ్ రాజకుమార్ నేతృత్వంలో దివ్యబలి పూజలు చేశారు. అల్లిపురం కల్వరి బాప్టిస్టు చర్చి ఆవరణలో బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జెండా చెట్టువీధి యేసయ్య ప్రార్థన మందిరంలో ప్రార్థనలు చేశారు.

వీక్షణం-2017

veekshanam-2017




జనవరి 27 — విశాఖ నగరంలో సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ.



ఫిబ్రవరి 17 — విక్టోరియా ప్రభుత్వ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో సుమారు రూ.15 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది.



ఫిబ్రవరి 18 — స్టీల్‌ప్లాంట్ వ్యవస్థాపక దినోత్సవాలకు హాజరైన ప్రముఖ క్రీడాకారిణి సింధు



ఫిబ్రవరి 20 — నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మట్టపల్లి చలమయ్య కన్నుమూత



మార్చి 21 — ఉత్తరాంధ్రుల పట్టభద్రుల శాసనమండలి సభ్యునిగా భారతీయ జనతా పార్టీకి చెందిన పీవీఎన్ మాధవ్ ఎన్నిక



ఏప్రిల్ 11 — నగరంలో బ్రిక్స్ సదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏప్రిల్ 16 — ఆంధ్రా ఊటీ అరకుకు అద్దాల రైలును ప్రారంభించిన అనంతరం అందులో ప్రయాణిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మే 27 — తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



విశాఖ భూ కుంభకోణాలపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారిగా వినీత్ బ్రిజ్‌లాల్ నియామకం.

జూన్

సదస్సులతో ముందుకు..

2017లో విశాఖ మరో మెట్టెక్కింది. అంతర్జాతీయంగా ముందుకెళ్లడానికి అనువుగా బిజీబిజీగా సదస్సులు జరిగాయి. పెట్టుబడుల సదస్సుతో ప్రారంభమైన సమావేశాల జోరు..సంవత్సరం చివరి వరకు కొనసాగింది. అంతర్జాతీయ సీఫుడ్స్, అగ్రిటెక్, విద్యాటెక్, ఏపీ సైన్స్ కాంగ్రెస్, ప్రకృతి విపత్తుల సదస్సులకు విశాఖ వేదికైంది. ప్రపంచ కుబేరుడు బిల్‌గేట్స్ సతీసమేతంగా విశాఖకు వచ్చారు. భారత రాష్ట్రపతి కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అత్యున్నత హోదాలో నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



జూన్ 22 — వైసీపీ మహా ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



జూలై 17 — రుషికొండ తీరంలో సరదాగా స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృతి చెందారు. వీరిద్దరూ హైదరాబాద్ వాసులు.



అక్టోబరు 6 — భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో యుద్ధనౌక కిల్తాన్ జల ప్రవేశం చేసింది.



అక్టోబరు 24 — వుడా కాంపెక్సులో అగ్ని ప్రమాదం సంభవించడంతో కీలకమైన ఫైళ్లు అగ్నికీలలకు ఆహుతైపోయాయి.



నవంబరు 8 — ఆంధ్రప్రదేశ్ సైన్స్ కాంగ్రెస్ నగరంలో అట్టహాసంగా ప్రారంభమైంది. మంత్రులు, అధికారులు ఇందులో పాల్గొన్నారు.



నవంబరు 17 — అగ్రి టెక్ సదస్సు ముగింపోత్సవానికి బిల్‌గేట్స్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా...ఆయన సీఎం చంద్రబాబు జ్ఞాపిక అందజేశారు.



డిసెంబరు 8 — భారత రాష్ట్రపతి కోవింద్ నగరానికి విచ్చేయగా...ఆయనకు జ్ఞాపిక అందజేస్తున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు.

సినిమా గైడ్




- **టూ కంట్రీస్ :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **ప్రోజెక్ట్ :** శ్రీలీలామహల్, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **జుమంజి (ఇంగ్లీష్ & తెలుగు) :** శారద, శ్రీవెంకటేశ్వర, నరసింహ (గోపాలపట్నం)
- **ఒక్కక్షణం :** విమాక్స్-1, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **హలో :** మెలోడి, సంగం, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య, సుకన్య,
- **MCA :** జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **ఇఈ :** విమ్యాక్స్-3
- **ఖాకి :** వెంకటేశ్వర స్క్రీన్-2
- **టైగర్ జిందగీ హై (హిందీ) :** రమాదేవి
- **రాజా ది గ్రేట్ :** శ్రీకాంతి
- **జవాన్ :** వి-మాక్స్-2
- **నీ ప్రేమే నా ప్రాణం :** గోకుల్

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం	32	గోరుచిక్కుడు	26
ఆగాకర	60	చేమదుంపలు	30
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	26
చిలకడదుంప	18	కాకరకాయలు	28
ఆనప	14	పచ్చి బఠాణి	48
అరటికాయ (పె)	5	పొటల్స్	54
అరటికాయ (చి)	4	పొట్లకాయ	16
బీరకాయలు	48	బంగాళాదుంపలు	8
బెండకాయలు	36	ఉల్లిపాయలు	38
బరబాటి	30	ఉల్లిపాయలు (కర్నూలు)	38
బీన్స్	42	టమాటా	11
బీన్స్‌పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	10
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	70
వంకాయలు (తెలుపు)	26	కర్రపెండలం	18
వంకాయలు (నలుపు)	30	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	28	చిక్కుడు	52
		దేవుడు చిక్కుడు	34
క్యారట్	42	పచ్చిబఠాని	50
క్యాబేజీ	18	వెల్లుల్లి	42
క్యాబేజీ (అరకు)	18	కాలీఫ్లవర్	12
కాప్సికమ్	34	మిర్చి (నలుపు)	28
దొండకాయలు	26	మిర్చి (తెలుపు)	22
దోసకాయలు	18	మిర్చి (బజ్జీ)	34
కీరదోస	18	ముల్లంగి	16

చికెన్ ధరలు



	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	102.00	97.00
విత్ స్కిన్	144.00	166.00
స్కిన్ లెస్	168.00	176.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	370
విజయనగరం	374
శ్రీకాకుళం	374

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

సింహగిరిపై రెస్క్యూ ఆపరేషన్

- ట్రెక్కింగ్‌లో దారి తప్పిన యువకులు
- తల్లిదండ్రులు, అధికారుల్లో ఉత్కంఠ
- జిల్లా యంత్రాంగం అప్రమత్తం
- రంగంలోని నేవీ హెలికాప్టర్, గ్రేహౌండ్స్ పోలీసులు
- నాలుగున్నర గంటల తరువాత ఆచూకీ లభ్యం



గాలింపు చర్యల్లో గ్రేహౌండ్స్ పోలీసులు, (ఇన్‌సెట్‌లో) హెలికాప్టర్

సింహాచలం, డిసెంబర్ 31: సింహగిరిపై ట్రెక్కింగ్‌కు బయలుదేరిన యువకుల్లో ఆరుగురు దారి తప్పడంతో వారి తల్లిదండ్రులు, అధికారులు నాలుగున్నర గంటలపాటు ఉత్కంఠతో గడిపారు. విషయం తెలిసుకున్న విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు స్పందించి, యువకుల ఆచూకీ కొనుగొనాలని కోరడంతో జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌ని కోరారు. వారి ఆదేశాల మేరకు గ్రేహౌండ్స్, నేవీ హెలికాప్టర్ రంగంలోకి దిగాయి. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా యువకుల ఆచూకీ కనుగొని, క్షేమంగా తీసుకురావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.

విశాఖ నగరంలోని సీతమ్మధార, మురళీనగర్, జగదాంబ ఏరియా, పాండురంగపురం, తదితర ప్రాంతాలకు చెందిన 20మంది యువకులు ఆదివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో సింహగిరిపై ట్రెక్కింగ్ కోసం సీతమ్మధార క్షత్రీయ కల్యాణ మండపం వెనుకవైపు నుంచి బయలుదేరారు. సుమారు నాలుగు గంటల వరకు అంతా కలిసే వున్నారు. తరువాత 14 మంది యువకులు తమకు ఓపిక లేదంటూ చెప్పి 10.30 గంటల ప్రాంతంలో వెనుదిరిగి, ఇళ్లకు చేరుకున్నారు. మిగిలిన ఆరుగురు తమ ట్రెక్కింగ్‌ని కొనసాగించారు. ఎత్తు నుంచి చేస్తే దూరంగా సముద్రం కనిపిస్తుండడంతో అక్కడకు వెళదామని అటువైపుగా నడిచారు. దీంతో దారి తెలియక సుమారు గంటకుపైగా అటవీ ప్రాంతంలోనే తిరిగారు. తాము దారి తప్పినట్టు గ్రహించి, సుమారు 12 గంటల సమయంలో సందీప్ వర్మ అనే యువకుడు తమ కుటుంబ స్నేహితులైన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తమ్ముడు మహేశ్వరరాజుకు ఫోన్‌చేసి విషయం చెప్పాడు. ఆయన ఈ విషయాన్ని అతని తల్లిదండ్రులకు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు తెలియజేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే... జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, నగర పోలీస్ కమిషనర్ యోగానంద్‌కు ఫోన్ చేసి విషయం చెప్పారు. వీరి ఆదేశాల మేరకు డీసీపీ పకీరప్ప, సిబ్బందితో రంగంలోకి గాలింపు చర్యలు ప్రారంభించారు. అదే విధంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐఎన్ఎస్ డేగాకు చెందిన నేవీ చేతక్ హెలికాప్టర్‌ని కూడా రంగంలోకి దించారు. ఇదే సమయంలో గేహౌండ్స్ కమాండర్ వి.మధుసుధాకరరావు, డీసీపీ పకీరప్ప, గోపాలపట్నం సీఐ వైకుంఠరావు, సింహాచల దేవస్థానం ఈవో కోడూరి రామచంద్రమోహన్, సిబ్బందితో అటవీ ప్రాంతంలో గాలింపు మొదలుపెట్టారు. హెలికాప్టర్ సింహగిరి కొండలపై చక్కర్లు కొట్టగా, సుమారు 20 నిమిషాల తరువాత ఆ యువకులను గుర్తించారు. రోప్ సహాయంతో హెలికాప్టర్‌లోకి ఎక్కించుకుని, హిల్‌టాప్ రోడ్డులోకి తీసుకొచ్చారు. అక్కడి నుంచి దేవస్థానం వాహనాల్లో సింహగిరిపై కాటేజీల వద్దకు తీసుకువచ్చారు. అప్పటికే అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సమక్షంలో వారిని తల్లిదండ్రులకు అప్పగించారు.

దారి తప్పిపోయిన యువకులు వీరే..

సింహాచలం, డిసెంబర్ 31: సీతమ్మధార నుంచి సింహగిరికి ట్రెక్కింగ్‌కు బయలుదేరిన ఆర్ఎస్ఎస్ యువకుల 20మంది సభ్యుల బృందంలో 14 మంది తిరిగి తమ ఇళ్లకు క్షేమంగా చేరుకోగా, మరో ఆరుగురు మాత్రం దారి తప్పిపోయి ఆందోళనకు గురయ్యారు. దారి తప్పిన వారిలో సీతమ్మధారకు చెందిన దాట్ల సందీప్ వర్మ(20, కిలపర్తి వెంకట్(24), మురళీనగర్‌కు చెందిన పోలిటెక్నిక్ విద్యార్థి బెహరా సందీప్(15), జగదాంబ ప్రాంతానికి చెందిన దినేష్ పురోహిత్, చిరంజీవి, రామకృష్ణాబీచ్ ప్రాంతానికి చెందిన సురేష్ ఉన్నారు. వీరిలో ఐదుగురు గతంలో కూడా మారేడుమిల్లి, గుడిలోవ, మాధవధార కొండలపై, అటవీ ప్రాంతాలలో ట్రెక్కింగ్ చేసిన అనుభవం ఉందని మీడియాకు చెప్పారు. అయితే ఆదివారం సింహగిరి ట్రెక్కింగ్‌లో దారి తప్పిపోయామని, సుమారు నాలుగుగంటల పాటు ఆందోళనకు గురయ్యామని దారి తప్పిన వారిలోని సందీప్ వర్మ తెలిపారు. హెలికాప్టర్ వచ్చి అటవీ మధ్య నుంచి బయటకు తీసి దేవస్థానం, పోలీసు అధికారుల సమక్షంలో వదిలిపెట్టిన తర్వాత చాలా ఆనందించామన్నారు. సమాచారం తెలుసుకున్న తర్వాత బెహరా సందీప్ తల్లిదండ్రులు సింహగిరికి చేరుకుని తమ కుమారుడి రాకకోసం సుమారు గంటన్నర పాటు ఎదురు చూశారు. తమ కుమారుడు క్షేమంగా తిరిగి రావడంతో ఆనందించడంతో పాటు రెస్క్యూ ఆపరేషన్ చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ఫకీరప్ప, వైకుంఠరావు మాట్లాడుతూ యువత పట్ల తల్లిదండ్రులు కూడా అప్రమత్తతలో ఉండాలన్నారు. అదే విధంగా గూగుల్ మ్యాప్‌ను వినియోగించడంలో యువత శిక్షణ పొందిన తర్వాతే తమ వెంట గూగుల్ మ్యాప్‌ను వెంటపెట్టుకుని ఇటువంటి ట్రెక్కింగ్‌ల్లో పాల్గొనాలని సూచించారు. సమాచారం అందించిన వెంటనే స్పందించి యువతను క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చడంలో సహకరించిన అధికారులకు, గ్రేహౌండ్స్, నేవీ, పోలీసులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.



తప్పినపోయిన యువకులు, గాలిస్తున్న వుడా వీసీ

హత్యాయత్నం కేసులో నలుగురి అరెస్ట్



స్వాధీనం చేసుకున్న కత్తులు, నిందితులతో పోలీసులు

తాటిచెట్లపాలెం, డిసెంబర్ 31: ఒక వ్యక్తిని హతమార్చేందుకు మాటువేసిన నలుగురు యువకులను ఆదివారం రాత్రి కంచరపాలెం పోలీసులు అరెస్ట్ చేసినట్టు కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం రాత్రి కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కంచరపాలేనికి చెందిన పల్లా లోకేష్ (24), జ్ఞానాపురానికి చెందిన శంకర్‌గౌడ్ (26), రామాటాకీస్ ప్రాంతానికి చెందిన గుడ్ల వినోద్‌కుమార్ (28), రుషికొండకు చెందిన అంబటి మధుసూదనరావుల నుంచి తాము హత్యకు ఉపయోగించే ఏడు కత్తులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మూడు నెలల క్రితం మర్రిపాలెంలో ఆటోడ్రైవర్ రాజు హత్య జరిగిన విషయం విధితమేనన్నారు. ఆ కేసుకు సంబంధించిన లంకా వినయ్‌కుమార్‌ను మట్టుబెట్టేందుకు నిందితులు అనకాపల్లి నుంచి కత్తులు తెచ్చి జ్ఞానాపురంలో ఒక పాడుబడ్డ భవనం వద్ద మాటు వేశారన్నారు. తమకు అందిన సమాచారం మేరకు కంచరపాలెం పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. వారి వద్దనున్న ఆయుధాలు స్వాధీనం చేసుకుని వారిని విచారించగా లంకా వినయ్‌కుమార్‌ను హత్య చేసేందుకు తాము మాటువేశామని తెలిపారన్నారు. దీంతో ఆ నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

321 మంది వాహన చోదకులపై కేసు

మహారాణిపేట, డిసెంబర్ 31: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 321 మంది వాహన చోదకులపై కేసులు నమోదు చేసినట్టు పోలీస్ కమిషనర్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి నగర పరిధిలో సుమారు 50 జంక్షన్లలో పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేస్తున్నట్టు చెప్పారు.

వృద్ధాప్యంతో చిరుత మృతి

ఆరిలోవ, డిసెంబర్ 31: ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో 16 సంవత్సరాల వయస్సు గల ఆఫ్రికన్ ఆడ చిరుత ఆదివారం మృతి చెందింది, ఈ చిరుత వృద్ధాప్యం తో మృతి చెందినట్టు జూ అధికారుల ద్వారా తెలిసింది. ప్రస్తుతానికి ఈ జంతు ప్రదర్శన శాలలో మరో మగ చిరుత మాత్రం ఉన్నది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతి



సతీష్ మృతదేహం

ఆనందపురం డిసెంబర్ 31: మండలంలోని వేములవలస గ్రామంలో ఉన్న పెట్రోల్ బంక్ ఆవరణలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో లారీ క్లీనర్ మృతి చెందాడు. స్థానిక పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా జొన్నాడ గ్రామానికి చెందిన బవిరిశెట్టి సతీష్ (35) లారీ క్లీనర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం ఉదయం ఆనందపురం వద్ద డ్యూటీ దిగి లారీ యజమాని వద్ద డబ్బులు తీసుకుని ఇంటికి వెళ్తున్నాడు. వేములవలసకు సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని తలకు బలమైన గాయాలై మృతి చెందాడు. అందిన సమాచారంపై సంఘటన స్థలానికి రాత్రి గస్తీలో ఉన్న ఏసీపీ జి.రామ్మోహనరావు, పద్మనాభం సీఐ కిషోర్, స్థానిక ఎస్ఐ గణేష్‌లు చేరుకుని విచారణ జరిపారు. ఈ కేసుని సీఐ ఆర్.గోవిందరావు పర్యవేక్షణలో ఎస్ఐ గణేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఆలయ సిబ్బందిపై భక్తురాలి దాడి'

వన్‌టౌన్, డిసెంబర్ 31: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి శనివారం అమ్మవారి దర్శనానికి వచ్చిన వి.హేమవర్ధిని కుటుంబ సభ్యులు దేవస్థాన సిబ్బందిపై దాడి చేసినట్టు దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి ఒక ప్రకటనలో తెలిపారు. గర్భగుడిలో హేమవర్ధిని అధిక సమయం ఉండడంతో ఉపేంద్ర అనే ఉద్యోగి చేయిపట్టుకుని బయటకు వెళ్లాలని కోరగా, ఆ భక్తురాలు ఆవేశంగా ఉపేంద్రపై దాడి చేశారన్నారు. హేమవర్ధిని కుమారుడు ఉపేంద్రను కొట్టడానికి ప్రయత్నించగా సిబ్బంది అడ్డుకున్నారన్నారు. ఈ సంఘటన సీసీ కెమెరాలో రికార్డు అయిందన్నారు.


జనసంద్రం...సాగరతీరం


హోటల్ సీ గ్రీన్‌లో..



ఫుల్ జోష్

మిన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

సాగరతీరంలో యువత కేరింత..





విశాఖపట్నం, డిసెంబర్ 31, (ఆంధ్రజ్యోతి): మహా నగరంలో నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. నగరవాసులు ఎంతో ఉత్సాహంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం నుంచే నగరంలో న్యూ ఇయర్ హంగామా కనిపించింది. నూతన సంవత్సర వేడుకలకు కావాల్సిన స్వీట్‌లు, కేకులు, పండ్లు, క్యాండిల్స్ వంటివి కొనుగోలు చేస్తూ ప్రజలు బిజీగా కనిపించారు. రాత్రి ఏడు గంటల నుంచే యువత నగరంలోని అనేక ప్రాంతాల్లో బైక్‌లపై షికార్లు చేస్తూ సందడి చేశారు. ముఖ్యంగా బీచ్‌రోడ్డు నూతన వత్సర వేడుకులను జరుపుకునేందుకు వచ్చిన యువతతో జనసంద్రంగా మారింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కుటుంబాలతో సహా వచ్చి సాగరతీరంలో న్యూ ఇయర్ సంబరాలను జరుపుకున్నారు. దీంతో రాత్రి ఎనిమిది గంటల నుంచే తీరం కిటకిటలాడింది. అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా అందరూ ఫుల్ జోష్‌తో ఒకరికొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

స్టార్ హోటళ్లలో సందడే సందడి

ప్రత్యేక ఈవెంట్లతో నగరంలో సందడి వాతావరణం నెలకొంది. న్యూ ఇయర్‌ను దృష్టిలో పెట్టుకుని పలు హోటల్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్లు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాయి. బీచ్‌రోడ్డులోని ది గేట్‌వే, అంబికా సీ గ్రీన్, పార్క్ హోటల్, నోవాటెల్, హవామహల్ వంటి ప్రాంతాల్లో ప్రత్యేక ఈవెంట్లను నిర్వహించారు. ఆయా ఈవెంట్లలో బాలీవుడ్ స్టార్ సింగర్లు పాల్గొని సందడి చేశారు. ఆయా హోటళ్లలో నిర్వహించిన వేడుకల్లో డీజేల హోరు, సాంస్కృతిక కార్యక్రమాల జోరుతో యువత సందడి చేసింది. ఫ్యామిలీల కోసం కూడా కొన్ని హోటళ్లలో ఏర్పాట్లు చేయడంతో అనేక మంది కుటుంబ సమేతంగా వెళ్లి ఎంజాయ్ చేశారు. అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే ఆనందంతో కేకలు వేస్తూ... దాటిన తరువాత కేకులు కట్ చేసి సందడిగా గడిపారు.

కాగా హోటళ్లలోనే కాకుండా అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో కూడా కొత్త సంవత్సర వేడుకలను పలువురు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకుని డ్యాన్స్‌లు చేస్తూ, గేమ్స్ ఆడుతూ ఉల్లాసంగా..ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి, క్యాండిల్స్ వెలిగించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనేకమంది తమ ఇళ్ల ముంది రంగుల ముగ్గులు వేసి న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు.

భారీగానే వ్యాపారం

న్యూ ఇయర్ సందర్భంగా నాయకులు, అధికారులకు, ఆత్మీయులకు, స్నేహితులకు శుభాకాంక్షలు చెబుతూ అందజేసేందుకు పండ్లు, స్వీట్స్, బొకేలను కొనుగోలు చేసేందుకు నగరవాసులు అధిక శాతం ఆసక్తి చూపించడంతో నగరంలోని ఆయా దుకణాలన్నీ కిటకిటలాడాయి. స్వీట్లు, కేకులు, పండ్ల విక్రయాలు జోరుగా సాగాయి. ప్రత్యేకంగా బాక్సులతో ప్యాకింగ్ చేసి నగరంలోని అనేక ప్రాంతాల్లో టెంట్లు వేసి మరీ స్వీట్లు, కేకులను ప్రత్యేక ఆఫర్లలో విక్రయించగా... పండ్ల వ్యాపారులు విడిగాను, ప్రత్యేకంగా ప్యాకింగ్‌లతోనూ విక్రయాలు జరిపారు.

మంత్రుల శుభాకాంక్షలు

ఆశీల్‌మెట్ట, డిసెంబరు 31: జిల్లా ప్రజలకు రాష్ట్ర మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.



సాగరతీరంలో బాణసంచా కాల్చుతూ..


కెవ్వు...కేకు ఆరగిస్తూ...


కొత్త సంవత్సరానికి ముస్తాబైన ఈస్ట్ పాయింట్ షిర్డీ సాయిబాబా ఆలయం

ప్రకృతి ఒడిలో వేడుక

- విశాఖ మన్యానికి పర్యాటకులు క్యూ
- పెద్ద సంఖ్యలో యువత రాక
- మంచు అందాలకు తన్మయత్వం

చాపరాయిలో హడావుడి



డుంబ్రిగుడ, డిసెంబర్ 31 : చాపరాయి జలవిహారిలో పర్యాటకులు ఆదివారం తెగ సండి చేశారు. యువతతో పాటు కుటుంబసమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు సైతం జలపాతంలో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు.



గిరిజన మ్యూజియం వద్ద రద్దీ

అరకులోయలో పర్యాటకుల సందడి

అరకు రూరల్, డిసెంబర్ 31 : ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో సందడి వాతావరణం నెలకొంది. ఆదివారం సెలవు కావడంతో పాటు సోమవారం నూతన సంవత్సరం కలిసి కావడం తో ఇక్కడి ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలు జరుపుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. బెంగాళీలు ఎక్కువగా చేరుకున్నారు. వీరంతా పాసింజర్ రైలులో వచ్చారు. పద్మాపురం గార్డెన్స్, గిరిజన మ్యూజియం, కాఫీ మ్యూజియలలో తెగ సందడి చేశారు.



లంబసింగిలో ఉదయం ఏడుగంటలకు సందడిచేస్తున్న పర్యాటకులు

లంబసింగి కళకళ

లంబసింగి (చింతపల్లి) డిసెంబర్ 31 : ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరగడం, శీతల గాలలు ప్రభావం పెరగడంతో సుర్యుడు ఎనిమిది గంటలకే దర్శనమిచ్చాడు. మంచు పూర్తి స్థాయిలో లేకపోవడంతో పర్యాటకులు కాస్త నిరుత్సాహానికి గురయ్యారు. అయితే ఉదయం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు లంబసింగి, తాంజగి ప్రాంతాల్లో వీరి హడావుడి అంతా ఇంతా కాదు. తొమ్మిదిగంటలకే ఈ తాకిడి తగ్గిపోవడం విశేషం.

మనసుదోచిన ఆర్కిడ్స్

లంబసింగి వచ్చిన పర్యాటకులు పెద్ద సంఖ్యలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ, ఉద్యాన పరిశోధన స్థానాలను సందర్శించారు. హాయిలొలికించే ఆర్కిడ్స్ పూల అందాలకు మంత్రముగ్ధులయ్యారు. పూల సరసన ఫొటోలకు తెగ ఫోజులిచ్చారు.


కొత్తపల్లి జలపాతంలో జలకాలాట

కొత్తపల్లి (జి.మాడుగుల), డిసెంబర్ 31 : మండలంలోని కొత్తపల్లి జలపాతంలో ఆదివారం పర్యాటకులు తెగ సండి చేశారు. కుటుంబాలతో సహా పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పెద్దలు, పిన్నలు అన్న తేడా లేకుండా జలకాలాడుతూ సరదాగా గడిపారు. సుమారు నాలుగు వేల మంది సందర్శించినట్లు జలపాతం నిర్వహకుడు అభి తెలిపారు.



కొత్తపల్లి జలపాతంలో పర్యాటకులు

జలపాతం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు



ఇదిలావుంటే, జలపాతం వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో ఇక్కడి వచ్చేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో అసాంఘిక కార్యకపాలాలు, చిల్లర దొంగతనాలు జరగకుండా, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే విధంగా వీటిని ఏర్పాటు చేశారు. పర్యాటకుల రాకపోకలను నిత్యం సీసీ కెమెరా పుటేజీల ద్వారా పరిశీస్తామని నిర్వహకులు తెలిపారు.

ఆయన రూటే సపరేట్



ఎడమ వైపు న్యూ ఇయర్ అక్షరాలు, కుడివైపు గెడ్డంపై 2018 సంఖ్య

అనకాపల్లి టౌన్, డిసెంబర్ 31: గవరపాలెంలోని పెతకంశెట్టి శ్రీనివాసరావుకి క్రికెట్ అంటే ఎల్లలు లేని అభిమానం. భారత జట్టు ఎక్కడ ఆడినా తనదైన స్టైల్‌లో ఆయా దేశాల ఇంగ్లీషు అక్షరాలను తన గెడ్డంలో చెక్కించుకుంటుంటాడు. అయితే ఈసారి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాడు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని గెడ్డంపై ఒకపక్క 2018, మరోపక్క హ్యాపీ న్యూ ఇయర్ అని ఇంగ్లీషు అక్షరాలను చెక్కించుకున్నాడు.

స్వరరంజని అధ్యక్షురాలిగా జవ్వాది లక్ష్మి



విశాఖపట్నం, డిసెంబరు 31: స్వరరంజని లలిత సంగీత సాంస్కృతిక సంస్థ నూతన అధ్యక్షురాలిగా జవ్వాది లక్ష్మి ఎన్నికయ్యారు. సంస్థ సర్వసభ్య సమావేశం ఆదివారం బిల్డర్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగింది. సంస్థ వ్యవస్థాపకులు కొసనా ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా సుసర్ల శేషమణి, ఉపాధ్యక్షులుగా పీఆర్ సూర్యకుమారి, కె.లతారాములు, కార్యవర్గ సభ్యులుగా ఎస్.మీనాక్షి, పీవీ పద్మిని ఎన్నికయ్యారు.

సూక్ష్మ కళాకారుల ప్రతిభ

నూతన సంవత్సరం సందర్భంగా వినూత్న రూపాల తయారీ

నక్కపల్లి (విశాఖ జిల్లా), డిసెంబర్31: నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన ఇరువురు సూక్ష్మకళాకారులు సందర్భానుసారం తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. తాజాగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గీతం యూనివర్సిటీ ఆర్కిటెక్ విద్యార్థి గట్టెం వెంకటేష్ పెన్సిల్ ముల్లుతో 12 మి.మీ. పొడవు., 3 మి.మీ. వెడల్పుతో '2018' అంకెలను తన కళా నైపుణ్యంతో చెక్కి అబ్బురపరిచాడు. పెన్సిల్ ముల్లు వేరు పడకుండా చైన్ మాదిరిగా రూపొందించేందుకు సుమారు గంట సమయం పట్టిందని వెంకటేష్ చెప్పాడు. అనేక కళాఖండాలను తయారుచేసిన ఇతను ఈ ఏడాది గిన్నీస్ బుక్‌లో చోటు సంపాదించాడు. ఇదే గ్రామానికి చెందిన మరో సూక్ష్మకళాకారుడు దార్ల రవి కూడా ఒక్క చెక్కముక్కపై 'హ్యాపీ న్యూ ఇయర్' అని ఇంగ్లీష్‌లో అక్కరాలను చెక్కారు. పైగా ఇవి అక్షర క్రమంలో ఒక యువతి గొడుగు వేసుకుని నడిచివెళ్తున్నట్టుగా కనిపిస్తున్నాయి. దీనిని రూపొందించడానికి గంటన్నర సమయం పట్టిందని రవి చెప్పాడు.





పెన్సిల్ ముల్లుతో '2018' అంకెను చెక్కిన గట్టెం వెంకటేష్, దార్ల రవి



యువతి గొడుగు పట్టుకుని నడుస్తున్నట్టుగా చెక్కపై చెక్కిన 'హ్యాపీ న్యూ ఇయర్'

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?

Ans. Some soil or sediment is present in secondary succession.

2. Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?

Ans. Lichens are pioneer species.

3. Give any two examples of xerarch succession.

Ans. Newly cooled larva, bare rock, desert.

4. Name the type of land plants that can tolerate the salinities of the sea.

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. Define population and community.

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.

Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.

2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. Hydrophytes show reduced xylem. Why ?

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.

Hydrophytes are 5 types based on the way of developing in water.

1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.

2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.

3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia

4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria

5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. Enumerate the morphological adaptations of hydrophytes.

Ans. Morphological adaptations in hydrophytes :

1) Roots may be absent or poorty developed.

2) In some plants submerged leaves compensate for roots.

3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.

4) In some plants, root caps are replaced by root pockets.

5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.

6) Stem is long, slender and flexible.

7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.

8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. List out the anatomical adaptations of hydrophytes.

Ans. Anatomical Adaptations :

1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.

2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.

3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.

4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).

5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.

6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.

7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. Write a brief account on classification of xerophytes.



Y.Somaprasad Reddy
Senior Faculty

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.

1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus

2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.

Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe

3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. Enumerate the morphological adaptations of xerophytes.

Ans. Morphological adaptations in xerophytes :

1) Roots are long with extensive branching spread over wide areas.

2) Root hairs and root caps are very well developed.

3) Stems are usually covered by hairs and or waxy coatings.

4) Stems are stunted, woody, hard and covered with thick bark.

5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. Give in detail the anatomical adaptations shown by xerophytes.

Ans. Anatomical adaptations :

1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.

2) Epidermal cells are thick walled and may have silica crystals.

3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.

4) Leaves and stem of Calotropis consists of waxy coating.

5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.

6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.

7) Mechanical tissues are very well developed.

8) Vascular tissues are very well developed.

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.

Scholarship Alert

Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

'అదనపు కులాలతో ప్రయోజనంలేదు'

మధురవాడ, డిసెంబర్ 31: రాష్ట్ర బీసీల జాబితాలో అదనపు కులాలను చేర్చడంతో బీసీలకు ప్రయోజనం ఉండదని ఏపీ వెనుకబడిన తరగతుల సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ మల్లువలస జగదీశ్వరరావు అన్నారు. జీవీఎంసీ 5 వ వార్డు అయ్యప్పనగర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర జాబితాలో వదుల సంఖ్యలో కులాలు ఉన్నాయని, కానీ ప్రయోజనం మాత్రం కనిపించడం లేదన్నారు. బీసీల్లో ప్రజాప్రతినిధుల సంఖ్య జనాభా దామాషాలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం

» మంత్రి గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, డిసెంబర్ 31: సమాజమే దేవాలయం, పేదవాడే దేవుడు అని నమ్మిన నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ అదే సిద్ధాంతానికి కట్టుబడి మహానగరంలో పేదవాడికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పీఎంపాలెం వద్ద నుంచి జాతర మీదుగా రూ.98లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీకి ఆయన శంకుస్థాపన చేశారు.

అనంతరం కొమ్మాది జంక్షన్ రిక్షాకాలనీలో రూ.28లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో చంద్రన్న బీమా పత్రాలను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ అగ్రపథంలో ఉందన్నారు. విశాఖలో టూరిజంపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే యుద్ధ విమానం, మ్యూజియం, హెలీటూరిజంకు మంచి స్పందన వస్తోందన్నారు. ఇక మన్యంలోని అరకు, బొర్రా గుహలు, లంబసింగికి పర్యాటకులు క్యూకడుతున్నారని, బసచేయడానికి గదులు సైతం దొరకని పరిస్థితి ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న విశాఖలో నాలుగు, ఐదు, ఆరు వార్డులు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మూడు వార్డులకు సుమారు రూ.150 కోట్లతో 577 అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గతంలో జరిగిన 'ఇంటింటికి తెలుగుదేశం'లో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అందవలసిన వారి వివరాలు తెలుసుకున్నామని, అప్పుడు వచ్చిన వినతులన్నీ జనవరి 2వతేదీ నుంచి జరగనున్న జన్మభూమిలో కార్యక్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు.



కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గంటా

సమస్యలుంటే వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. రిక్షాకాలనీలో కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలని కోరగా, స్పందించిన మంత్రి వెంటనే పార్కు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, ఎస్ఈ కె.వేణుగోపాలరావు, జోన్-1 కమిషనర్ సత్యవేణి, పార్టీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు, మాజీ అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు, పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు గొల్లంగి ఆనందబాబు, పార్టీ జిల్లా అర్బన్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ జహనార, నాలుగో వార్డు మహిళా అధ్యక్షురాలు బోయరమాదేవి, జిల్లా అర్బన్ తెలుగు యువత కార్యదర్శి కురుమోజు గోవిందరావు, తెలుగు యువత నాయకుడు పోతిన ప్రసాద్, జానకీరామ్, సోడిపల్లి నారాయణరావు, వార్డు కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

కొమ్మాది, డిసెంబర్ 31: సాయిరాం కాలనీ దుర్గాలమ్మ దేవాలయం వద్ద కాలనీ మాజీ అధ్యక్షుడు కురుమోజు గోవిందరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాల సోంబాబు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాయిరాం కాలనీ అధ్యక్షుడు ఎస్.వైకుంఠరావు, జూ డైరెక్టర్ జి.యోగేశ్వరరావు, వైసీపీ నాయకుడు గుమ్మడి మధు, లొడగల జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కవులకు పురస్కారాలు

భీమునిపట్నం, డిసెంబర్ 31: భీమిలికి చెందిన రెయ్యి వీరాస్వామి స్మారక సంస్థ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు ఆదివారం పురస్కారాలు అందించారు. భీమిలి ఎన్జీవో హోంలో జరిగిన ఈ సమావేశానికి ఆలిండియా రేడియో అనౌన్సర్ బి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు ఉత్తమ పురస్కారాన్ని పొందిన ఎ.గోపీనాధరావును కవులు, రచయితలు వీరాస్వామి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి రూ.5వేల నగదు బహుమతి అందించారు అతనితో పాటు మరో ఎనిమిది మంది కవులను కూడా సన్మానించారు. అనంతరం ఆర్.నస్సీవిజయకృష్ణ రాసిన కవితా సంపుటిని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.సంస్థ అధ్యక్షుడు రెయ్యి ఆదినారాయణ, మండలాధ్యక్షురాలు వై.కృష్ణవేణి, జి.వి.అప్పారావు, ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

'జూట్‌మిల్లు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి'

తగరపువలస, డిసెంబరు 31: చిట్టివలస జూట్‌మిల్లు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని, కార్మికుల బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీలో సమావేశం తీర్మానించారు. గుజ్జురామునాయుడు భవన్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ అధ్యక్షత వహించారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

కొమ్మాది, డిసెంబర్ 31: కేఎల్ కాలనీలో కిల్లంపల్లి లక్ష్మి ఆకస్మికంగా మృతిచెందడంతో ఆమె భర్త సురేష్‌కు చంద్రన్న బీమా తక్షణ పరిహారం కింద రూ.5వేల చెక్కును టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు గొలగాని సన్యాసి రావు ఆదివారం అందించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు కార్యదర్శి నాగేశ్వరరావు, షేక్ జహనారా, వార్డు మహిళా అధ్యక్షురాలు బోయ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి'

కొమ్మాది, డిసెంబర్ 31: సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలని విశాఖ పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పలరాంకుమార్ పిలుపునిచ్చారు.పీ ఎంపా లెంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పల రాంకుమార్, అధ్యక్షుడిగా కొప్పల వెంకట నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి గా బేతా భాస్కరరావు, ట్రెజరర్‌గా కాకి ప్రసాదరావు, ఉప కార్యదర్శిగా బేతా అప్పన్న కుమార్‌ను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథులుగా కులపాక సన్యాసిరావు, తెడ్డాపు వెంకటేశ్వరరావు, బేతా సూర్య ప్రకాశరావు, వసంతకుమార్‌తో పాటు నాలుగు, ఐదు వార్డుల నుంచి అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం సభ్యులు హాజరయ్యారు.

స్వతంత్రనగర్ కాలనీలో ఆదర్శ పార్కు

»మంత్రి గంటా శ్రీనివాసరావు

మధురవాడ, డిసెంబర్ 31: జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని మధురవాడ స్వతంత్రనగర్ కాలనీలో ఉన్న పార్కును రూ.2.5 కోట్లతో ఆదర్శ పార్కుగా తీర్చిదిద్దనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణతో కలిసి మంత్రి పార్కు స్థలాన్ని సందర్శించారు.జోన్‌వన్‌లో అద్భుతమైన పార్కుగా తయారుచేయడానికి అధికారులు నమూనాను సిద్ధం చేశారన్నారు.ఈ పార్కులో 3.5 ఎకరాల స్థలం ఉందని , ఇందులో యోగా హాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులతో పాటు పిల్లలు వినోదానికి ఆటపరికరాలు, పచ్చదనం పెంపొందిస్తామన్నారు. ఈ పనులకు త్వరలో శంకుస్థాపన చేసి ఆరునెలల్లో పూర్తి చేస్తామన్నారు.అనంతరం కమిషనర్‌తో కలిసి నగరంపాలెం రహదారిని పరిశీలించారు.ఈ రహదారిని త్వరలోనే 80 అడుగుల వెడల్పున విస్తరిస్తామని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కమిషనర్ హరినారాయణ వివరించారు. కొన్ని కారణాల వల్ల పనులకు ఆటంకం కలిగిందని, త్వరలోనే పనులు పూర్తిచేస్తామని కమిషనర్ వివరించారు. జీవీఎంసీ 5 వ వార్డులోని మిథిలాపురి వుడాకాలనీలో రూ.40 లక్షలతో పార్కు అభివృద్ధికి మంత్రి గంటా శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. ఇప్పటికే ఈ పార్కును జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసినట్లు కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో 4,5 వార్డుల టీడీపీ అధ్యక్షులు మన్యాల సోమయ్య, పిళ్లా నరసింగరావు, నగర బీసీసెల్ అధ్యక్షుడు పోతిన వెంకటరావు, టీడీపీ జిల్లా నాయకుడు పిళ్లా వెంకటరావు, జి.సన్యాసిరావు, గొల్లంగి ఆనందబాబు, పోతిన ప్రసాద్, కానూరి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



పార్కు నమూనాను చూపిస్తున్న మంత్రి గంటా

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు రిజిస్ట్రార్ ప్రశంస

సాగర్‌నగర్, డిసెంబర్ 31: తెన్నేటి పార్కులో రెండేళ్లగా నిరంతరంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ప్రశంసనీయ పాత్రపోషించారని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు అభినందించారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఆదివారం తెన్నేటిపార్కులో గీతం స్కూల్ ఆఫ్ లాకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పాల్గొన్నారు. ఇకముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. కార్యక్రమంలో గీతం స్కూల్‌ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివానందకుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వీరేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న గీతం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

ఆనందపురం డిసెంబర్ 30: మండలంలోని వెల్లంకి గ్రామంలో వున్న ప్రాథమిక పాఠశాలలో మాతృభూమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఎంపీపీ చెన్నా వరలక్ష్మి ఆదివారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కోరాడ వెంకటరమణ,సర్పంచ్ పిన్నింటి శైలజాసత్యవాహిణి, మాతృభూమి ఫౌండేషన్ ప్రతినిధి కోరాడ సురేష్‌కుమార్, పి.సూరి, ఎన్.రమేష్, వై.నాగరాజు, గ్రామపెద్దలు కోరాడ వెంకటరమణ, పి.జానకేశ్వరరావు, ఎన్.సాధప్పడు, ప్రధానోపాధ్యాయిని పి.యర్రారావు, పి.దేవానంద్, గ్రామస్థులు పాల్గొన్నారు.



సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిట్ ప్రకంపనలు

- నివేదికపై సర్వత్రా ఆసక్తి
- మాజీ, ప్రస్తుత నేతల పాత్ర ఉన్నట్టు వార్తలు వస్తుండడడంతో అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ
- ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ స్పందనపై చర్చ
- రెవెన్యూ అధికారుల్లో గుబులు

నర్సీపట్నం, డిసెంబర్ 31: విశాఖ భూ కుంభకోణాలపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ నివేదికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు పలువురు ప్రభుత్వ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, ఉద్యోగుల ప్రమేయంతోనే విశాఖ నగరం, రూరల్ జిల్లా పరిధిలో అనేక భూ కుంభకోణాలు జరిగాయని సిట్ దర్యాప్తులో వెల్లడైంది! ఇందుకు తగిన సాక్ష్యాధారాలతో సహా సమగ్ర నివేదికను రూపొందించడమే కాకుండా, భూ కుంభకోణాలకు ఎవరెవరు ఏ విధంగా బాధ్యులు? వారిపై తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలన్నింటినీ సిట్ తన నివేదికలో పొందుపరచనున్నట్టు అధికార వర్గాల భోగట్టా. సిట్ ముఖ్య అధికారి, సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ విశాఖ జిల్లా నర్సీపట్నం ఏఎస్పీగా ఉద్యోగ జీవితం ప్రారంభించి, అడిషనల్ ఎస్పీగా, రూరల్ ఎస్పీగా పనిచేశారు. జిల్లాలోని పరిస్థితులపై పూర్తి అవగాహన వున్న ఆయన భూ కుంభకోణాలపై విచారణను నిష్పక్షపాతంగా నిర్వహించినట్టు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్న నివేదికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. దాదాపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సిట్ నివేదిక ఎటువంటి సంచలనాలను బయట పెడుతుందా? అనే ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అధికార టీడీపీకి చెందిన వారితో పాటు కాంగ్రెస్, వైసీపీ, బీజేపీలకు చెందిన కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భూ కుంభకోణాల్లో భాగస్వాములు కావడంతో ఎవరి బండారం ఎంత మేరకు బయటపడుతుందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సిట్ నివేదిక పూర్తిగా వెల్లడైన తర్వాత ఏ రాజకీయ పార్టీ ఎక్కువగా నష్టపోతుందా? అనే అంశంపై చర్చ కొనసాగుతుంది. సిట్ అధికారులు సమగ్ర విచారణ జరిపి, వెలికితీసిన వాస్తవాలను ప్రభుత్వం అసలు బయటపెడుతుందా? లేదా అనేది కూడా చర్చనీయాంశంగా మారింది.



తదనంతర చర్యల మాటేమిటి?

మొత్తం 425 ఫిర్యాదుల్లో మూడు వందలకు పైగా ఫిర్యాదుల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్టు సాక్ష్యాధారాలు లభించడంతో బాధ్యులైన వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోనున్నదనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే 220 మంది రెవెన్యూ అధికారులు, ఉద్యోగుల పాత్ర ఉన్నట్టు సిట్ గుర్తించింది. ఎన్ఒసీల జారీలో బాధ్యులైన ఐఏఎస్ అధికారులు, వారికి అండగా నిలిచిన ప్రజాప్రతినిధుల ప్రమేయంతో జరిగిన భూకుంభకోణాలకు బాధ్యులైన వారు చట్టప్రకారం శిక్షించబడతారా? లేదా? అనేది వేచి చూడాల్సిందే. విచారణ నివేదికపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది పూర్తిగా రాజకీయ, అధికార నిర్ణయం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ స్పందన ఏ విధంగా ఉండబోతుందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మరో ఏలేరు కుంభకోణం కాకుంటే చాలు

- జె.వి.సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి.



విశాఖ భూ కుంభకోణాలపై సిట్ అధికారులు సమగ్రంగానే విచారణ జరిపారు. సిట్ నివేదికపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనేది అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఏలేరు భూముల సేకరణపై నియమించిన జస్టిస్ సోమశేఖర కమిషన్ విచారణ నివేదికను నీరుగార్చినట్టుగా, ప్రస్తుత సిట్ నివేదికను బుట్టదాఖలు చేయకుండా ఉంటే చాలు. విశాఖ భూముల కుంభకోణంలో మిగతా వారి కంటే అధికార పార్టీ వర్గీయుల పాత్ర ఎక్కువగా ఉన్నట్టుగా తెలుస్తోంది. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలు, జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో బాధ్యులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంత మేరకు చర్యలు తీసుకోగలరనేది వేచిచూడాలి.

సిట్ లేక స్టాండ్ అనేది ప్రభుత్వమే తేల్చాలి

- పసుపులేటి బాలరాజు, డీసీసీ అధ్యక్షులు



విశాఖ భూ కుంభకోణాలపై జరిగిన విచారణకు సంబంధించి సిట్ లేక స్టాండ్ అనేది ప్రభుత్వమే తేల్చవలసి ఉంది. సిట్ విచారణ నివేదికలో వెల్లడైన అంశాలు వాస్తవమా? కాదా? అనేది రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే తదనంతర చర్యలను బట్టే నిర్ధారణ అవుతుంది. అంతేకాకుండా భూ కుంభకోణాలపై వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించిన సిట్ అధికారులు, జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు అభిప్రాయాలను కూడా నమోదుచేసి నివేదికలో పొందుపర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సిట్ విచారణతో భవిష్యత్తులో భూ అక్రమణాలు తగ్గుతాయి

- కరణం ధర్మశ్రీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



విశాఖ భూ కుంభకోణాలకు బాధ్యులైన వారు శిక్షింపబడతారా? లేదా? అనేది చెప్పలేకపోయినా, భవిష్యత్తులో ప్రభుత్వ భూ అక్రమణలకు పాల్పడేందుకు భయపడే రీతిలో సిట్ విచారణ జరగడం ప్రశంసనీయం. విశాఖ సిటీతో పాటు రూరల్ జిల్లాలోని భీమిలి, పెందుర్తి, యలమంచిలి, పాయకరావుపేట, అనకాపల్లి, చోడవరం తదితర నియోజకవర్గాలలో ఎక్కువగా భూ కుంభకోణాలు జరిగాయి. మీడియా ద్వారా బాధ్యులైన వారి పేర్లు బయటకు వచ్చినా సిట్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం బాధ్యులైన పలువురు పెద్దలపై చర్యలు తీసుకుంటుందా?లేదా?అనేది వేచిచూడాలి. రాజకీయ నాయకుల కంటే రెవెన్యూ అధికారుల లాబీ పవర్‌ఫుల్‌గా ఉండడంతో ప్రభుత్వ చర్యలు ఎంతమేరకు ఉంటాయో చెప్పలేం.

కేంద్రీయ విద్యాలయం... అయోమయం

- తేలని రహదారి పంచాయితీ..
- స్థలాన్ని బదలాయించని రెవెన్యూ అధికారులు
- రూ.26 లక్షలు వెచ్చించి ఉడ్‌పేటలో తాత్కాలిక భవనాలు
- తరగతులు ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా వసతి

అనకాపల్లి, డిసెంబర్ 31: అనకాపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనక్కు.... అన్న చందంగా వుంది. స్థలం బదలాయింపుపై రెవెన్యూ శాఖ అదిగో ఇదిగో వుంటూ అరచేతిలో వైకుంఠాన్ని చూపుతున్నది. దీనికితోడు కేటాయించిన స్థలానికి రహదారి కోసం దేవాదాయ శాఖకు చెందిన భూమి అవసరం. ఇది కూడా ఒక కొలిక్కి రాలేదు. దీంతో విద్యాలయం ఏర్పాటు గాల్లో దీపంలా మారింది. కనీసం వచ్చే విద్యా సంవత్సరంనాటికైనా ఒక కొలిక్కి వస్తుందా? అన్న సందేహం వ్యక్తం అవుతున్నది.

కేంద్ర ప్రభుత్వం అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయాన్ని మూడేళ్ల క్రితం మంజూరు చేసింది. దీని ఏర్పాటుకి అవసరైమన స్థలాన్ని రెవెన్యూ శాఖ కేటాయించి, కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖకు బదలాయించాలి. ఇందుకోసం మండలంలోని సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేట గ్రామంలో పది ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించారు. వీరి సూచన మేరకు ఈ భూమిని కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం కేటాయిస్తూ పంచాయతీ తీర్మానం చేసింది. అనంతరం ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులు, కేంద్రీయ విద్యాలయానికి బదలాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. ఇంతవరకు ఈ పని పూర్తికాలేదు. అలాగే స్థలానికి రహదారి సమస్య వుంది. దేవాదాయ శాఖకు చెందిన స్థలంలో నుంచి కేంద్రీయ విద్యాలయానికి రోడ్డు వేశారు. ఈ విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సమస్య ఇప్పటికీ కొలిక్కిరాలేదు.



కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలం



నిరుపయోగంగా ఉన్న తాత్కాలిక భవనాలు

వృథాగా తాత్కాలిక వసతి

కేంద్రీయ విద్యాలయం కోసం నూతన భవనాలను నిర్మించే వరకు తాత్కాలికంగా ఉడ్‌పేట పాఠశాల ఆవరణలో రూ.26 లక్షలు వెచ్చించి గత ఏడాది రేకుల షెడ్డులు నిర్మించి, వాటిలో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. నేడో రేపో విద్యాలయం ప్రారంభం అవుతుందనగా.... అచ్చియ్యపేటలో కేటాయించిన పది ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి బదిలీ చేయకుండా, తాత్కాలిక వసతిలో పాఠశాలను ప్రారంభించడం కుదరదని సంస్థ అధికారులు తేల్చిచెప్పారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రారంభానికి నోచుకోలేదు. వచ్చే విద్యా సంవత్సరానికైనా ప్రారంభమవుతుందా? అన్న ప్రశ్న తలెత్తుతున్నది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.




ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!


ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు


పొడుపుకథలు
రంపం,అగ్గిపుల్ల
జంబ్లింగ్‌వర్డ్స్
1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి


జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్


రంగులు వేయండి



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
రూ.100 : ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
శ్రీనివాసమ్: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఉన్నాయి.
ఆర్జిత సేవలు : ఫిబ్రవరి 28వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24వ తేదీ వరకు ఖాళీ ఉంది.



సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేరు	29.2	21.8
విమానాశ్రయం	30.6	19.0

సోమవారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ ఆదివారం ఉదయం 7.30 గంటలకు 44, ఎయిర్‌పోర్టులో 56, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 60 ఎయిర్‌పోర్టులో 51 శాతంగా నమోదైంది.

నేడు సందర్శకులకు అనుమతి

విశాఖపట్నం: బీచ్ రోడ్డులోని సబ్‌మెరైన్ మ్యూజియం, టీయూ142 యుద్ధ విమానం సోమవారం తెరిచే ఉంటుంది. వీటిని తిలకించేందుకు అనుమతి ఇస్తున్నారు. ఆంగ్ల నూతనాది సంవత్సరం రోజున ఎక్కువ మంది సందర్శకులు వీటిని తిలకించేందుకు వచ్చే అవకాశం ఉండటంతో ఉదయం నుంచి రాత్రి వరకు వీటిని తిలకించేందుకు అనుమతి ఇస్తున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

స్కూల్ గేమ్స్ జాతీయ టేబుల్ టెన్నిస్ టోర్నీకి నగర క్రీడాకారులు

విశాఖపట్నం(స్పోర్ట్సు): వడోదరలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ టోర్నీకి నగరానికి చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆదివారం పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి పోర్టు స్పోర్ట్సు ఆఫీసర్ ఒలింపియన్ ఎంవీ మాణిక్యాలు ముఖ్య అతిథిగా హాజరై అభినందిస్తూ జాతీయ టోర్నీలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సంఘం స్పాన్సర్ చేసిన టేబుల్ టెన్నిస్ రాకెట్ కిట్‌ను క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం కార్యదర్శి డీవీఎస్‌వై శర్మ, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.


జాతీయ టీటీ టోర్నీకి ఎంపికైన క్రీడాకారులు

గాజువాక
నియోజకవర్గం
గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

'కార్మికుల హక్కులను కాపాడుతాం'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబర్ 31: ఉక్కు కార్మికుల హక్కులను కాపాడుతామని వైసీపీ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి అన్నారు. 53వ వార్డులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉక్కు జేసీఎం కార్మిక సంఘాల వలన కార్మికులకు ఎటువంటి ప్రయోజనం కలగలేదన్నారు.



డీసీఐ ప్రవేటీకరణ నిలిపివేయాలి
సీఐటీయూ

పెదగంట్యాడ, డిసెంబర్31: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణ నిలిపివేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పెందగంట్యాడ జంక్షన్‌లో ఆదివారం ధర్నా చేశారు. కార్యక్రమంలో పార్టీ నగరకార్యదర్శి శ్రీనివాసరాజు మాట్లాడారు. లాభాలబాటలో ఉన్న డీసీఐను ప్రైవేటీ కరించాలనుకోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వాల స్వలాభంకోసం కార్మికుల పొట్టకొట్టడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ నిర్ణయం మార్చుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో అప్పలరాజు, సత్యారావు, శ్రీనివాసరావు, రమణ, డిల్లీరావు, ఆనంద్, సింహాచలం, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

యాతపాలెంలో ఆక్రమణల తొలగింపు

పెదగంట్యాడ, డిసెంబర్31: యాతపాలెంలో ప్రభుత్వ స్థలంలో ఆక్రమణ లను అధికారులు తొలగించారు. ఇటీవల 200 గజాల ప్రభుత్వ స్థలంలో ఆక్రమణదారులు పునాది పనులు చేపట్టారు. స్థానికులు రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. తహసీల్దారు ఆదేశాలపై వీఆర్వో ఆనంద్, సిబ్బంది స్థలాన్ని పరిశీలించి, పునాదులను తొలగించారు.



రామాలయంలో ప్రత్యేక పూజలు



వెంకోజిపాలెం: గ్రేటర్ 9వ వార్డు పాతవెంకోజిపాలెం సీతారామాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం హనుమత్ సీతారామలక్ష్మణులను ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉపవాసాలతో సీతారాముల దీక్షను కొనసాగిస్తున్నారు. బోగి పండుగతో ధనుర్మాసోత్సవాలు ముగియనున్నాయి.

తొమ్మిదో వార్డులో జన్మభూమి కార్యక్రమం రేపు

వెంకోజిపాలెం, డిసెంబర్ 31 : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో 2వ తేదీ నుంచి నియోజకవర్గంలో ప్రారంభం కానుంది. మంగళవారం నుంచి జరిగే సభల్లో కొత్త రేషన్ కార్డులు, ఫించన్లకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అలాగే కొత్తగా మంజూరైన ఫించన్లు, డ్వాక్రా రుణాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. వార్డులోని అభివృద్ధి పనులు తదితర అంశాలపై ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, అధికారులు సమీక్షించనున్నారు. ఎన్టీర్ వైద్య సేవ, ఇతర సమస్యల అభ్యర్థనకు వార్డులోని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని వార్డు నాయకులు మళ్ల అప్పలరాజు, బుగత సత్యనారాయణలు పిలుపునిచ్చారు. ఉదయం తొమ్మిది గంటలకు హెచ్‌బీకాలనీ ప్రాంతంలో ఈ జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సభ జరుగుతుందని వారు పేర్కొన్నారు.

'సంక్షేమాన్ని' సద్వినియోగం చేసుకోవాలి

ఆరిలోవ, డిసెంబర్ 31: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచించారు. పథకాలు నిరుపేదల చెంతకు చేరినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని అన్నారు. ఆరిలోవ ముస్తాఫా కాలనీలోని ముస్తాఫా ముస్లిం అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.ఖలీషా ఆధ్వర్యంలో పేద వృద్ధ ముస్లింలకు బియ్యం, పేద ముస్లిం విద్యార్థులకు ఆదివారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బియ్యం, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నిధులతో ముస్లింల ప్రయోజనార్థం షాదిఖానా నిర్మించానని, దాన్ని తొందరలోనే ప్రారంభిస్తానని తెలిపారు. అదేవిధంగా ముస్లింలకు శ్మశానవాటిక నిమిత్తం స్థలం కూడా చూశామని, విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముస్లింలపట్ల ముఖ్యమంత్రికి అపార ప్రేమాభిమానాలు ఉన్నాయని చెప్పారు. పేద ముస్లిం పిల్లల వివాహానికి రూ.50 వేల ఆర్థిక సహాయం ఇందుకు ఉదాహరణ అని చెప్పారు.



చిన్నారులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ముస్తాఫా ముస్లిం అసోసియేషన్ సభ్యులు ఈ విధంగా పలు సంక్షేమ పథకాలను అందించడం ఎంతైనా అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం అసోసియేషన్ కార్యదర్శి నజీర్, పుస్తకాలకు ఆర్థిక సహాయం అందించిన మస్తాన్ జ్యువలరీకి చెందిన మస్తానా, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, కార్యదర్శి రహీమ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జంతు ప్రదర్శనశాలకు సందర్శకుల తాకిడి

ఆరిలోవ, డిసెంబర్ 31 : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలకు ఆదివారం సందర్శకుల తాకిడి అధికంగా కనిపించింది. సంవత్సరాంతం రోజు, ఆదివారం కలిసి రావడం, నూతన సంవత్సర వేడుకల ప్రభావం వెరసి పెద్ద సంఖ్యలో జనం జూకి తరలించారు. ఉదయం పది గంటల నుంచే సందర్శకులు పోటెత్తారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు రద్దీ కొనసాగింది. ఆదివారం జూని సందర్శించిన వారి ద్వారా లక్షా 52 వేల రూపాయల ఆదాయం సమకూరిందని జూ అధికారులు తెలియజేశారు.

ఉద్యోగుల పక్షపాతి టి.వి.మూర్తి



మూర్తి దంపతులను సత్కరిస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు

ఆరిలోవ: విశాఖపట్నం ఆర్టీసీ డిపో కండక్టర్‌గా పనిచేసి విజయనగరం జోన్ ఎంప్లాయిస్ యూనియన్ సహాయ కార్యదర్శిగా ఎదగడమేకాక, ఉద్యోగుల అభ్యున్నతికి అనుక్షణం పోరాడిన వ్యక్తి టి.వి.మూర్తి అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ అన్నారు. విధుల్లో ఉన్నంత కాలంలు ఉద్యోగుల పక్షపాతిగా వ్యవహరించిన మూర్తి సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. మూర్తి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ముడసర్లోవ పార్క్‌లో ఆయన వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగంలో ఓ భాగమని, పనిచేసినప్పుడు అందించిన సేవలే సదరు ఉద్యోగికి గుర్తింపు తీసుకువస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి పది డిపోలకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హాజరై మాట్లాడుతూ మూర్తి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈయూ రాష్ట్ర స్థాయి నాయకులు పలిశెట్టి దామోదరరావు, పెద్దమజ్జి సత్యనారాయణ, నందమూర్తి రామారావు, జోనల్ నాయకులు పి.భానుమూర్తి, కె.జె.ప్రభాకర్, కె.ఎస్.రావు, యు.వి.ఎస్.నారాయణ, అల్లు సురేష్ నాయుడు, జి.తాతాలు, బంగార్రాజు, రెడ్డి కృష్ణస్వామి, శ్రీనివాసరావు, జెఎస్‌రావు, బిఎల్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో యువతోత్సాహం

- ఇళ్లు ముందు రంగవల్లుల శోభ
- ఎక్కడ చూసినా కొత్త సంవత్సర సందడి



ఆరిలోవ/వెంకోజిపాలెం: ఎక్కడ చూసినా అమ్మకాలు జోరు...ఎటు చూసినా యువత హోరు...శనివారం సాయంత్రం వీధి వీధినా కనిపించిన దృశ్యాలివి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు చిన్నా, పెద్ద ఉత్సాహంతో సందడి చేశారు. సో వ ు వా ం ం స్నేహితులు, ఆప్తులకు విసెష్ చెప్పేందుకు బొకేలు, పండ్లు కొనుగోలుతో మార్కెట్ కళకళలాడింది. సాయంత్రం అయ్యేసరికి మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులతో తీర్చిదిద్దారు. రాత్రి ఎనిమిది గంటల నుంచి ఆయా కాలనీల్లోను, వీధుల్లో సందడి మొదలైంది. పలుచోట్ల టెంట్‌లు వేసి ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక సందడి నిర్వహించారు.



'జూట్ మిల్లు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి'

విశాఖపట్నం, డిసెంబరు 31: చిట్టివలస జూట్‌మిల్లు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని, కార్మికుల బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీలో సమావేశం తీర్మానించారు. గుజ్జురామునాముడు భవన్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ అధ్యక్షత వహించారు.

కార్పెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పితాని

ఎంవీపీ కాలనీ: ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన పరిశ్రమల శాఖా మంత్రి పితాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం కార్పెంటర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వేముల కన్నాప్రసాద్, గౌరవ అధ్యక్షుడు కె.రామ్మోహన్, సలహాదారు బి.సన్యాసిరావు, సంయుక్త కార్యదర్శి జె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

Happy New Year!
2018

ప్రజాదర్బార్

ఫ్లైట్ లెఫ్టినెంట్
వాసుపల్లి
MLA
విశాఖ దక్షిణం





ప్రతి మంగళవారం

ఉ॥ 8.00 గం॥ నుండి 9.30 వరకు
పరదేశమ్మ గుడి, దొండపర్తి
(15, 31, 44 వార్డు ప్రజల కొరకు)

ఉ॥ 9.30 గం॥ నుండి 11.00 వరకు
జెడ్ ఫిషరీస్ ఆఫీస్
ఫిషింగ్ హార్బర్ సమస్యలు మరియు మత్స్యకారుల సమస్యల కొరకు

ఉ॥11.00 గం॥ నుండి 1.00 వరకు
ఎం.వి.డి.ఎం. హైస్కూల్, లక్ష్మీటాకీస్ బస్ స్టాప్ దగ్గర
(20వ వార్డు నుండి 28వ వార్డు ప్రజల కొరకు)

ప్రతి శుక్రవారం

ఉ॥9.30 గం॥ నుండి 11.00 వరకు
ఎన్.టి.ఆర్. స్టాట్యూ, మనోరమ థియేటర్ దగ్గర
(29,30వ వార్డుల ప్రజల కొరకు)

ఉ॥11.00 గం॥ నుండి 12.30ని॥ల వరకు
జామియా మసీదు, చెంగలరావుపేట, ఎ.వి.యన్. కాలేజి దగ్గర
(ముస్లింల కొరకు)

ప్రతి బుధవారం గురువారం శనివారం

ఉ॥9.00 గం॥ నుండి 1.00 వరకు
అశోక్‌నగర్, ఆశీల్‌మెట్ట కార్యాలయం నందు
ఎమ్మెల్యేతో ముఖాముఖి

జన్మభూమి కార్యక్రమములు :

తే 2-1-2018 దీ మంగళవారం
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(25 & 26 వార్డు ప్రజల కొరకు)

తే 3-1-2018దీ బుధవారం
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(20 & 21 వార్డు ప్రజల కొరకు)

తే 4-1-2018 దీ గురువారం
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(22 & 29 వార్డు ప్రజల కొరకు)

తే 5-1-2018 దీ శుక్రవారం
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(23, 24 & 28 వార్డు ప్రజల కొరకు)

తే 6-1-2018 దీ శనివారం
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(27 & 30 వార్డు ప్రజల కొరకు)

తే 7-1-2018 దీ ఆదివారం
రామాలయం ఏరియా, దొండపర్తి నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(27 & 30 వార్డు ప్రజల కొరకు)

తే 8-1-2018 దీ సోమవారం
సుబ్బలక్ష్మి కళ్యాణమండపం, రైల్వేన్యూకోలనీ నందు
ఉ॥9.00 నుండి మ॥ 2.00 వరకు
(31 & 44 వార్డు ప్రజల కొరకు)



డయల్ యువర్ ఎమ్మెల్యే

సమస్య నుండి పరిష్కారం వరకు MLA వాసుపల్లి తో మాటకు ఫోన్ చేయండి...
ప్రతి సోమవారం ఉ॥9.30 గం॥ నుండి 11.00 వరకు

Phone **9491 77 55 99**

7075 77 55 99 WhatsApp

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



తాటిచెట్లపాలెం, డిసెంబర్31: విశాఖ సిటీ వైడ్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ డైమండ్ పార్క్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంగం-శరత్ థియేటర్‌లో ఆదివారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షుడు, అభిమానులు పాల్గొన్నారు.





డైరీని ఆవిష్కరిస్తున్న స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్‌రెడ్డి

ఉపాధ్యాయులసంఘం డైరీ ఆవిష్కరణ

సీతమ్మధార, డిసెంబర్ 31: సీతమ్మధారలో గల స్వాతి ప్రమోటర్స్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర డైరీని స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.

కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆడివివరం గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కేబీబీ రావు, నగర కార్యనిర్వహణ కార్యదర్శి ఎన్.వెంకటరెడ్డి, స్వాతి ప్రమోటర్స్ డైరెక్టర్ టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, డిసెంబర్31: వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన రామిశెట్టి శేషగిరిరావు దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు.

విరాళం మొత్తాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఉదయం దేవస్థానం అన్నదాన విభాగం సహాయ కార్యనిర్వాహణాధికారి కేకే రాఘవ కుమార్‌కు అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అంతరాలయ దర్శనం కల్పించారు.

సింధియా గురుద్వారాలో బాలల కచేరి

సింధియా: స్థానిక షిప్‌యార్డు కాలనీలోని సింధియా గురుద్వార్ నానక్ దర్బార్‌లో బాలలు గురునానక్ సంకీర్తనాలాపన చేశారు. ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దర్బార్‌లో ఏర్పాటు చేసిన బాలల సంకీర్తనలు అందరినీ భక్తిపారవశ్యంలో పరవశించారు.



మార్కెట్‌లకు నూతన సంవత్సర శోభ

- జోరుగా మిఠాయిలు, కేక్‌లు, బొకేల విక్రయాలు
- వేడుకల నిర్వహణలో యువకులు

గోపాలపట్నం, డిసెంబర్ 31: నూతన సంవత్సరం వేడుకలు నేపథ్యంలో ఆదివారం ప్రధాన రహదారిలోని బజారులకు కొత్త శోభ సంతరించకుంది. మామూలు రోజుల్లో ఆదివారం రోజు వెలవెలబోయే బజారులు నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది. నూతన సంవత్సరం సంబరాల్లో భాగంగా కేక్‌లు, మిఠాయిలు, పండ్లు, బొకేలు విక్రయించే దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. గోపాలపట్నం ప్రధాన రహదారిలోని బేకరీలు, స్వీట్స్ దుకాణాల్లో అసాధారణంగా విక్రయాలు జరిగాయి. కాగా బొకేలు విక్రయాలు కూడా సాయింత్రం నుంచే జోరందుకున్నాయి. కాగా మద్యం విక్రయాలు కూడా జోరుగాసాగాయి.

జోష్‌తో నూతన సంవత్సరం వేడుకలు

నూతన సంవత్సరం వేడుకలు ప్రత్యేకంగా జరుపుకోవాలనే తపనపడే యువత ఎంతో జోష్‌తో వేడుకలు జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మహిళలు, బాలలు కూడా వీధుల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి ఎంతో ఆసక్తి ప్రదర్శించారు. ఆటపాటలు, విందు, వినోదాలతో వేడుకలు నిర్వహించుకున్నారు.



అమ్మకానికి సిద్ధమైన బొకేలు

నింగినంటిన ధరలు

నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా పండ్లు, పూలు, బొకేల ధరలకు రెక్కలు వచ్చాయి. వీటికి మంచి డిమాండ్ ఉండటంతో సాధారణ రోజుల కంటే ధరలు కాస్త పెరిగాయి. కాగా బేకరీ వర్తకులు మాత్రం తగ్గింపు ధరలతో ఆఫర్లతో కొనుగోలుదారులన్నీ ఆకట్టుకునే యత్నం చేశారు.



బేకరీల వద్ద కొనుగోలుదారుల రద్దీ

పోలీసుల భద్రతా చర్యలు

నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.



తరచూ ప్రమాదాలు జరుగుతున్న శ్మశానవాటిక కూడలి ఇదే

ప్రమాదాలకు నిలయంగా శ్మశానవాటిక కూడలి

గోపాలపట్నం, డిసెంబర్ 31: నిత్యం రద్దీగా ఉండే గోపాలపట్నం బీఆర్‌టీఎస్‌పై శ్మశాన వాటిక కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ కూడలి మూడు రోడ్ల కూడలి కావడంతోపాటు ఎన్ఏడీ జంక్షన్ నుంచి గోపాలపట్నం వచ్చే బీఆర్‌టీఎస్ రహదారి పల్లంగా ఉండటంతో బీఆర్‌టీఎస్‌పై వాహనాలు వేగంగా రావడంతో రోడ్డు దాటే సమయంలో వాహన చోదకులు తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గోపాలపట్నం కొండవాలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, గోపాలపట్నానికి దిగువ ప్రాంతాల నుంచి సదరం అప్పలనాయుడు మార్గం మీదుగా ఎన్ఏడీ జంక్షన్ చేరేవారు ఈ కూడలి నుంచే రాకపోకలు సాగిస్తారు. అయితే ఈ రహదారిలో గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని సర్వీసు రోడ్లల్లో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసినా ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. ఈ కూడలిలో ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని వాహన చోదకులు కోరుతున్నారు.

అప్పన్న నిత్యాన్నదానానికి విరాళం

సింహాచలం,డిసెంబర్31: వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన రామిశెట్టి శేషగిరిరావు దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఉదయం అందజేశారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి

- ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు

గోపాలపట్నం, డిసెంబర్ 31: అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఈ నెల రెండు నుంచి ప్రభుత్వం చేపట్టనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గణబాబు మాట్లాడుతూ ప్రజల తలుపుతట్టి వారికి సంక్షేమ పథకాలు అందించాలనే దృక్పథంలో ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి కార్యక్రమం గతంలో కంటే భిన్నంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. వార్డుల్లోని ప్రతి 35 కుటుంబాలను సాధికారమిత్ర గ్రూపుగా ఏర్పాటు చేసి ఆ కుటుంబాలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. నియోజకవర్గంలో 31 వేల డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ జరిగిందని, మరొక 2 వేల గ్రూపులకు ఆధార్ అనుసంధానంలో జాప్యం కారణంగా రుణమాఫీ జరగలేదని, వారికి కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగేలా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఏ మేర ప్రజలకు అందుతున్నాయి అనే విషయాలను అధికారుల సమక్షంలో పరిశీలిస్తామని తెలిపారు. ప్రజారోగ్యం, స్వచ్ఛాంధ్రప్రదేశ్, విద్యావికాసం, మౌలిక వసతుల కల్పన, సహజవనరుల అభివృద్ధి, వ్యవసాయ అనుబంధం, సుపరిపాలన-టెక్నాలజీ, పేదరికంపై గెలుపు అనే అంశాలపై ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జన్మభూమి కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆనందలహరి పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ ఫెస్ట్, క్రీడలు, రంగవల్లులు, క్రీడలు, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు.



ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి

గోపాలపట్నం, డిసెంబర్ 31: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. స్థానిక గణేష్‌నగర్‌లో ఇటీవల మృతిచెందిన పి.సత్యారావు కుటుంబానికి మంజూరైన చంద్రన్న బీమా చెక్కు బాధిత కుటుంబానికి గణబాబు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంలో చేరడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని, బీమా పథకంలో చేరిన వారు సాధారణంగా మృతిచెందినా రూ.2 లక్షలు బీమా లభిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబానికి భరోసా కల్పించే ఇటువంటి పథకాలతో పాటు టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఎన్.సత్తిరాజు, స్థానిక నేతలు దొడ్డి చంద్రశేఖర్,కొల్లి అప్పారావు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి చంద్రన్న బీమా చెక్ అందజేస్తున్న దృశ్యం

తీరంలో నూతన సంవత్సర వేడుకల సందడి

సిరిపురం, డిసెంబర్ 31: కొత్త సంవత్సరం వేడుకలతో సాగరతీరం సరికొత్త కళను సంతరించుకుంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఔత్సాహికులతో బీచ్ రోడ్డు, ఇసుకతిన్నెలు కిటకిటలాడాయి. సాయంత్రం నుంచే బీచ్‌కి జనం రావడం ప్రారంభమయింది. పది గంటల సమయానికి బీచ్ రోడ్డు కిక్కిరిసిపోయింది. ఆటపాటలతో జనం కేరింతలు కొట్టారు. కుటుంబాలతో చాలా మంది తరలివచ్చారు.

సంక్షిప్తం



పోటీల్లో పాల్గొన్న బాలలు

విద్యార్థులకు ఖురాన్ కంఠస్థ పోటీలు

ఎన్ఏడీ జంక్షన్, డిసెంబర్ 31: స్థానిక తాసీన్ మస్జిద్‌లో యునైటెడ్ ఫోరమ్ ఇస్లామిక్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖురాన్ గ్రంథం కంఠస్థపై ప్రతిభా పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది ఐ.ఎం.అహ్మద్ మాట్లాడుతూ ఖురాన్ గ్రంథం కంఠోపాఠం చేయడంతోపాటు ఖురాన్ బోధించే శాంతి మార్గంలో మానవ జీవనశైలి ఉండాలని అన్నారు. ఖురాన్ బోధనలు యావత్ మానవాళికి మార్గదర్శకమని అన్నారు. ఈ సందర్భంగా ఖురాన్ కంఠస్థపోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఫిబ్రవరి 18న విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



మంత్రి రామవరావుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

భైరవ స్వామి ఆలయ రోడ్డు నిర్మాణానికి వినతి

సింహాచలం,డిసెంబర్31: వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఉపాలయం, సింహాచలం గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో కొలువుదీరి ఉన్న భైరవస్వామి దేవాలయానికి రోడ్డు నిర్మాణం చేపట్టడంలో సహకరించాలని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధ రామవరావుకు టీడీపీ విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ వినతి పత్రం సమర్పించారు.

నేడు గ్రీవెన్స్ రద్దు

జ్ఞానాపురం, డిసెంబర్ 31: జీవీఎంసీ నాలుగో జోన్ జోనల్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే రద్దు చేసినట్టు జోనల్ కమిషనర్ ఎస్.రమణమూర్తి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు.

'నూతన సంవత్సర కానుక హెచ్ఆర్ఏ'



ఉక్కుటౌన్‌షిప్, డిసెంబర్ 31: ఉక్కు ఉద్యోగులకు కొత్త సంవత్సర కానుగా హెచ్ఆర్ఏ ఇవ్వనున్నామని గుర్తిం పు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నా రు. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. కార్యక్రమంలో గంధం వెంకటరావు, రామచంద్ర రావు, ముత్యాలు, మంత్రి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ చంద్రన్న బీమా

ఆటోనగర్. డిసెంబర్. 31: ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని వార్డు అధ్యక్షుడు చట్టి గోపి, టీడీపీ నాయకులు బొడ్డేడ రమణ అన్నారు. జీవీఎంసీ 60వ వార్డు పరిధిలో పలువురు లబ్దిదారులకు చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల కోసం టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు ప్రధాన కార్యదర్శి కెవీఎస్. శంకరరావు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీడీపీ కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు రాపేటి నాగేశ్వరరావు, ఎంఎస్ఎన్.రాజు, రాపేటి గోవింద, పీఎంఎల్. నాయుడు, వెలగా నూకరాజు, వెలగా శ్రీనివాస్,



చంద్రన్న బీమా లబ్ధిదారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రికెట్ పోటీలు

అగనంపూడి, డిసెంబర్ 31: జీవీఎంసీ 56వార్డు పరిధి అగనంపూడి ఎవర్‌గ్రీన్ యూత్ ఆధ్వర్యంలో 2018 న్యూఇయర్ చాంపియన్ ట్రోఫీ పోటీలను నిర్వహిస్తున్నట్టు యూత్ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. జనవరి 2న ప్రారంభమయ్యే పోటీలను స్థానిక ఎర్రదిబ్బల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. క్రికెట్ పోటీల్లో పాల్గొనే జట్లు రూ.1000 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతితోపాటు జ్ఞాపికలను అందజేయనున్నట్టు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9014211115, 995147699 నంబర్ ఫోన్లలో సంప్రదించాలని వారు సూచించారు.

గాజువాక
నియోజకవర్గం

గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

విద్యార్థులకు షూల పంపిణీ

పెదగంట్యాడ, డిసెంబర్31: మ్యాజిక్ బస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గొడ్డువానిపాలెంలో ఆది వారం విద్యార్థులకు షూలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యూపోర్టు సీఐ సోమశేఖర్ హాజరై విద్యార్థులకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో అప్పారావు, ధనరాజు, చైతన్య, దాసు, సావిత్రి, నర్సింగ్ పాల్గొన్నారు.



'నడక అవశ్యకతను తెలియజేయాలి'

అక్కిరెడ్డిపాలెం: డిసెంబర్ 31: ప్రజలకు నడక ఆవశ్యకతను తెలిపి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయాలని భెల్ హెచ్‌పీవీపీ వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గుడివాడ అప్పలరామ్మూర్తి అన్నారు. భెల్ హెచ్‌పీవీపీ క్రీడామైదానంలో ఆదివారం జరిగిన వాకర్స్ క్లబ్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సమావేశంలో క్లబ్ కార్యదర్శి గండ్రెడ్డి రామునాయుడు, సభ్యులు జి ధర్మారావు, రమేష్ జకారియస్, బొడ్డు వెంకటరమణ, షేక్ హుస్సేన్, ఈటి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ బలోపేతానికి కృషి చేయాలి: తిప్పల నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: డిసెంబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేసి వైసీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ గాజువాక సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి అన్నారు. మిందిలో ఆదివారం జరిగిన 65వ వార్డు పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేకుకట్ చేసి కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకత్వంలోనే రాష్ట్ర భవిత బంగారుమయం కానున్నదన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుడివాడ అప్పలరామ్మూర్తి, ఈగల పాటి యువశ్రీ, సంగ్రాన నూకరాజు, వార్డు అధ్యక్షులు వీ వెంకటరమణ, రహీం పాల్గొన్నారు.

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్ డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యార్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

కల్వరి బాప్టిస్టు చర్చికి 70 ఏళ్లు

అల్లిపురం, డిసెంబర్ 31: స్థానిక కల్వరి బాప్టిస్టు చర్చి 70వ వసంతంలోకి అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా సోమవారం దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించనున్నట్టు చర్చి ట్రస్టు బోర్డు చైర్మన్ పీవీ ప్రసాద్, కార్యదర్శి జి.మాధ్యూపీటర్ తెలిపారు.



అస్తవ్యస్త పార్కింగ్‌తో అవస్థలు

» ఇష్టానుసారంగా రోడ్డుపై వాహనాల నిలిపివేత

» తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం



శారదాస్ట్రీట్ రెవెన్యూ క్వార్టర్ రోడ్డుకు ఇరువైపులా నిలిపి ఉన్న వాహనాలు

డాబాగార్డెన్స్, డిసెంబర్ 31 : జీవీఎంసీ పరిధి 27వ వార్డు శారదాస్ట్రీట్‌లోని రెవెన్యూ క్వార్టర్స్, సాయిదీప్తి స్కూల్ రోడ్డు, శారదాస్ట్రీట్ నుంచి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లే రహదారుల్లో ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఇటువైపు రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. నిత్యం వేలాది వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ పలు విద్యా సంస్థలు కూడా ఉండడంతో స్కూల్ విడిచే సమయంలో రద్దీగా ఉంటుంది. ఈ వీధుల్లోనే గ్యాస్ సిలెండర్ల నిల్వ చేస్తుండడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు.

ఉత్సాహంగా యువజనోత్సవాలు



విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన



మాట్లాడుతున్న వెంకటరత్నం

వన్‌టౌన్, డిసెంబర్ 31: ఏవీఎన్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి సీబీడీ డీఎస్పీ పల్లా వెంకటరత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువజనోత్సవాల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఏవీఎన్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని ఆమె అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇ.అన్నపూర్ణ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ సేవా కార్యక్రమాల్లో తమదైన ముద్ర వేసుకుంటున్నారన్నారు. యువజనోత్సవాల్లో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాసరావుతోపాటు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అప్పన్న నిత్యాన్నదానానికి విరాళం

విశాఖపట్నం, డిసెంబర్31: వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన రామిశెట్టి శేషగిరిరావు దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఉదయం దేవస్థానం అన్నదాన విభాగం సహాయ కార్యనిర్వాహణాధికారి కేకే రాఘవకుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

పాపాహోంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జగదాంబ సెంటర్, డిసెంబర్ 31: పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో ఉన్న పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ (పాపా హోమ్) ప్రాంగణంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు, పాపాహోంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ బి.కె.రాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి అందరికీ పంచారు. పాపా హోంలో ఆశ్రయం పొందుతున్న బి.వి.రమణ, డి.ప్రేమ్‌విజయ్, ఎం.నర్సింహ, బి.షణ్ముఖ, బి.హర్ష చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు డి.సూర్యప్రకాశ్‌రావు, వి.రాజ్యలక్ష్మి, ఆర్.సి.జైన్, జి.ఎస్.లక్ష్మి, టి.హేమచంద్రరావు, పాపాహోం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం, డిసెంబర్ 31: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కాన్వెంట్ జంక్షన్ ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం, రైల్వేస్టేషన్ రోడ్డులోని కనకదుర్గ ఆలయం, పౌడరోడ్డు రామలింగేశ్వర ఆలయం, వైర్‌లెస్ కాలనీ కోదండ రామాలయం, డీటీకే కాలనీ శ్రీలక్ష్మీవరసిద్ధి వినాయక భవానీ శంకర ఆలయం, రైల్వే న్యూకాలనీ శ్రీ షిర్డీసాయి ధ్యాన మందిరం, అల్లిపురం శ్రీదత్తసాయి మందిరం, పోలీస్ బ్యారెక్స్‌లోని శివాలయాల్లో పూజలు జరగనున్నాయి.

'ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి'

జగదాంబ సెంటర్, డిసెంబర్ 31: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాలతో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వరహాల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హెచ్ఆర్ పాలసీ తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శులను నియమించాలని అనుకుంటున్నందున విద్యార్హత కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లను పంచాయతీ కార్యదర్శులుగా నియమించడం సబబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు కె.ఎస్.మోహన్‌కుమార్, బి.నాగభూషణ్, జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తీరంలో 'నూతన' సందడి



బీచ్ రోడ్డులో యువత సందడి

సిరిపురం, డిసెంబర్ 31: కొత్త సంవత్సరం వేడుకలతో సాగరతీరం సరికొత్త కళను సంతరించుకుంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఔత్సాహికులతో బీచ్ రోడ్డు, ఇసుకతిన్నెలు కిటకిటలాడాయి. సాయంత్రం నుంచే బీచ్‌కి జనం రావడం ప్రారంభమయింది. పది గంటల సమయానికి బీచ్ రోడ్డు కిక్కిరిసిపోయింది. ఆటపాటలతో జనం కేరింతలు కొట్టారు. కుటుంబాలతో చాలా మంది తరలివచ్చారు. యువత ఉత్సాహానికి అవధుల్లేవు. ఎవరి దారిలో వారు ఎంజాయ్ చేసిన అనంతరం సరిగ్గా రాత్రి 12 గంటలకు 'హ్యాపీ న్యూఇయర్' అంటూ గొల్లుమన్నారు. ఈలలు, విజిల్స్, వింత శబ్దాల పరికరాలతో జోష్ సృష్టించారు. పలువురు కేకులు కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు.

అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం

» మంత్రి గంటా శ్రీనివాసరావు



కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 31: సమాజమే దేవాలయం, పేదవాడే దేవుడు అని నమ్మిన నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ అదే సిద్ధాంతానికి కట్టుబడి మహానగరంలో పేదవాడికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పీఎంపాలెం వద్ద నుంచి జాతర మీదుగా రూ.98లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీకి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కొమ్మాది జంక్షన్ రిక్షా కాలనీలో రూ.28లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో చంద్రన్న బీమా పత్రాలను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ అగ్రపథంలో ఉందన్నారు. విశాఖలో టూరిజంపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే యుద్ధ విమానం, మ్యూజియం, హెలీటూరిజంకు మంచి స్పందన వస్తోందన్నారు. ఇక మన్యంలోని అరకు, బొర్రా గుహలు, లంబసింగికి పర్యాటకులు క్యూకడుతున్నారని, బసచేయడానికి గదులు సైతం దొరకని పరిస్థితి ఉందన్నారు. గతంలో జరిగిన 'ఇంటింటికి తెలుగుదేశం'లో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అందవలసిన వారి వివరాలు తెలుసుకున్నామని, అప్పుడు వచ్చిన వినతులన్నీ జనవరి 2వతేదీ నుంచి జరగనున్న జన్మభూమిలో కార్యక్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. సమస్యలుంటే వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయ్ బాబు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, ఎస్ఈ కె.వేణుగోపాలరావు, జోన్-1 కమిషనర్ సత్యవేణి పాల్గొన్నారు.

జన్మభూమి - మా ఊరును విజయవంతం చేయాలి

పరవాడ, డిసెంబర్ 31: మండల వ్యాప్తంగా జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కె.కరుణకుమారి కోరారు. జనవరి 2న పెదముషిడివాడ, ఈభోనంగి పంచాయతీ పరిధి బొడ్డపువానిపాలెం, 3న తానాం, కన్నూరు, 4న గొర్లెవానిపాలెం, పి.భోనంగి, 5న భరణికం, కలపాక, 6న వెన్నెలపాలెం, రావాడ, 8న వాడచీపురుపల్లి, 9న నాయుడుపాలెం, 10న ముత్యాలమ్మపాలెం, 11న పరవాడలో గ్రామ సభలు జరుగుతాయన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

మూడు లైట్లు వెలగడంలేదు

జీవీఎంసీ 57వ వార్డు సత్తివానిపాలెంలో మూడు వీధిలైట్లు వెలగడంలేదు. వారం రోజులు కిందట ఇవి మరమ్మతులకు వచ్చాయి. వీటిపై జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణా విభాగం అధికారులకు ఫిర్యాదు చేశాం. రెండు వీధిలైట్లు వెలగక పోవడంవల్ల రాత్రి అయ్యేసరికి వీధిలోని ఆయా ప్రాంతాలు చీకటిమయంగా తయారవుతున్నాయి. వీధినుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. జీవీఎంసీ వీధి దీపాల నిర్వాహణా విభాగం అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఆర్.గణేష్, సతివానిపాలెం

భైరవ స్వామి

ఆలయ రోడ్డు నిర్మాణానికి వినతి

విశాఖపట్నం,డిసెంబర్31: సింహాచలం గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవస్వామి దేవాలయానికి రోడ్డు నిర్మాణంలో సహకరించాలని రాష్ట్ర మంత్రి శిద్ధ రాఘవరావుకు టీడీపీ అర్బన్‌జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ వినతిపత్రం సమర్పించారు.

సినిమా గైడ్

పెందుర్తి

నటరాజ్ స్ర్కీన్ 1: ఎంసీఏ
స్ర్కీన్ 2: ఒక్క క్షణం (మార్నింగ్ షో) (సెకండ్ షో)
హలో (మ్యాట్నీ, ఫస్ట్ షో)

నిరుపయోగంగా గోపాల మిత్ర భవనం


కలపాకలో గోపాలమిత్ర సేవా కేంద్రం

పరవాడ, డిసెంబర్ 31: కలపాక అంగన్‌వాడీ కేంద్రం పక్కనే నూతనంగా నిర్మించిన గోపాలమిత్ర సేవా కేంద్రం భవనం నిరుపయోగంగా దర్శనమిస్తోంది. నాబార్డు, రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్ఐడీఎఫ్) సంయుక్తంగా రూ.750 లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించారు. భవనం పనులు పూర్తయ్యి ఏడాది కావొస్తోంది. పశువైద్యశాల దూరంగా ఉన్న గ్రామాల రైతుల కోసం ప్రభుత్వం గోపాలమిత్ర సేవా కేంద్రం పేరుతో నూతన భవనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. దీనిలో భాగంగానే ఇక్కడ కొత్త భవనం ఏర్పాటు చేశారు. అయితే దీన్ని ప్రారంభోత్సవం చేయాలన్న సంగతి అధికారులు మరిచిపోయారు. దీంతో తొమ్మిది నెలలుగా భవనం నిరుపయోగంగా దర్శనమిస్తోంది. పశువులకు ప్రథమ చికిత్స, కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్‌లు చేసేందుకుగాను గోపాలమిత్ర సేవా కేంద్రం ఉపయోగపడుతోంది. అయితే ఇక్కడ భవనాన్ని ప్రారంభోత్సవం చేయకపోవడం వలన గోపాలమిత్ర సిబ్బంది ప్రతిరోజు పరవాడ పశువైద్యశాల నుంచి వచ్చి ఇక్కడి వైద్యసేవలను అందజేయాల్సి వస్తుంది. అధికారులు తక్షణమే స్పందించి భవనాన్ని తొందరగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని గోపాలమిత్ర సిబ్బంది కోరుతున్నారు.

జెడ్సీ నల్లి శివాజీకి అధికారుల సన్మానం


జెడ్సీ నల్లి శివాజీని సన్మానిస్తున్న జోన్ -6 టౌన్ ప్లానింగ్ అధికారులు

వేపగుంట, డిసెంబరు 31: వేపగుంట జోనల్ కార్యాలయంలో జెడ్సీ నల్లి శివాజీకి అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. జోన్ 6 కార్యాలయంలో జెడ్సీ పనిచేసిన నల్లి శివాజీ ఆదివారం ఉద్యోగ విరమణ చేయడంతో ఆయనకు వీడ్కోలు పలికేందుకు వివిధ విభాగాల అధికారులు, టీడీపీ నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

జోన్ 6 రెవెన్యూ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ డి.లక్ష్మి, సూపరింటెండెంట్ వి.నారాయణరావు జెడ్సీ శివాజీకి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ ఏసీపీ టి.రామలింగేశ్వరరెడ్డి, టీపీవో కె.వెంకట్రావు సిబ్బంది జెడ్సీకి ఘనంగా వీడ్కోలు పలికారు. టీడీపీ స్థానిక నాయకులు గంట్లపెంటారావు, బాలాజీరాము, రామరాజు ఆధ్వర్యంలో వేపగుంటకు చెందిన నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. జోన్ 6 జెడ్సీగా విధులు నిర్వహించిన సందర్భంగా తనకు సహకరించిన ఉద్యోగులు, ఇతర నాయకులకు శివాజీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ఖురాన్ కంఠస్థ పోటీలు

విశాఖపట్నం, డిసెంబర్ 31: స్థానిక తాసీన్ మస్జిద్‌లో యునైటెడ్ ఫోరమ్ ఇస్లామిక్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖురాన్ గ్రంథం కంఠస్థపై ప్రతిభా పోటీలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది ఐ.ఎం.అహ్మద్ మాట్లాడుతూ ఖురాన్ గ్రంథం కంఠోపాఠం చేయడంతోపాటు ఖురాన్ బోధించే శాంతి మార్గంలో మానవ జీవనశైలి ఉండాలని అన్నారు. ఖురాన్ బోధనలు యావత్ మానవాళికి మార్గదర్శకమని అన్నారు.

కల్యాణ వెంకన్నకు పూజలు



కూర్మన్నపాలెం, డిసెంబర్ 31: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని లక్ష్మీ పురం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉక్కు సీఎండీ. పి.మధుసూధన ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వాసు స్వామి. కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పంచామృత అభిషేకాలునిర్వహించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

వీధిలైట్లు వెలగడంలేదు



గంగవరం నిర్వాసిత కాలనీలో పదిహేను వీధిలైట్లు వెలగడం లేదు. నెల రోజుల క్రితం ఇవి మరమ్మతులకు వచ్చాయి. వీటిని బాగుచేయాలని జీవీఎంసీ వీధి దీపాల నిర్వాహణా విభాగం అధికారులకు విజ్ఞప్తి చేశాం. నాలుగు రోజుల క్రితం వాటిని బాగు చేసి వెలిగించారు. తరువాత విద్యుత్తు లైట్లకు ఉన్న కనెక్షన్లు తొలగించారు. దీనితో విద్యుత్తు లైట్లు వెలగడంలేదు. రాత్రి అయ్యేసరికి కాలనీలోని వీధులు చీకటి మయంగా తయారవుతున్నాయి. దీనిపై స్థానిక శాసన సభ్యులు, జీవీఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

బడి సురేష్‌బాబు, గంగవరం

సినిమా గైడ్

కన్య : ఎంసీఏ
శ్రీకన్య: టూ కంట్రీస్
హెవెన్: రాజా ది గ్రేట్
విశేష్: ప్రోజెక్ట్ జెడ్,
లక్ష్మి: జుమాంజీ (వెల్‌కం టూది జంగిల్)
లక్ష్మీకాంత్: ప్రాజెక్ట్ జెడ్
మోహిని(70ఎంఎం): టైగర్ జిందాహై
మోహిని (35 ఎంఎం): హలో
మోహిని (మినీ): జుమాంజీ
అరుణ(పెదగంట్యాడ): హలో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): ఎంసీఏ
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): ఎంసీఏ
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: హలో
స్క్రీన్2: ఎంసీఏ
స్క్రీన్3: హలో

స్టీల్‌ప్లాంట్ అభ్యున్నతికి పాటుపడతాం

నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో మరిన్ని రికార్డులు సాధిస్తాం: ఉక్కు ఉద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబర్ 31: చేదు జ్ఞాపకాలను విడనాడి, కొత్త ఆశలతో, ఎన్నో లక్ష్యాలను సాధించాలనే ఆశతో ముందుకు సాగుతున్నామని ఉక్కు ఉద్యోగులు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి చేసి, ప్లాంట్ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తి సామార్థ్యంతో ప్రారంభమై విస్తరణతో 6.3 మిలియన్ టన్నుల స్థాయికి చేరుకొని, పాత యూనిట్ల ఆధునికీకరణతో 7.3మిలియన్ టన్నుల సామార్థ్యానికి విశాఖ స్టీల్ ప్లాంట్ చేరుకుంది. గడిచిన సంవత్సరం కొన్ని పరిస్థితుల వలన ఆర్థికంగా కొంత ఇబ్బంది తలెత్తినప్పటికీ, ఈ ఏడాది ఆ చేదు జ్ఞాపకాలను విడనాడి, ప్లాంట్‌కు



స్టీల్‌ప్లాంట్ వ్యూ

పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఉక్కు ఉద్యోగులు పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు ఒక్క సొంత గనుల సమస్య తప్పా, మిగతా ఏ సమస్యలు లేవని చెప్పారు. ఉద్యోగులకు కూడా నూతన ఏడాదిలో ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు సాగుతున్నట్టు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు.

ప్లాంట్ అభివృద్ధికి నిరంతర కృషి



ప్లాంట్ అభివృద్ధికి కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారు. అవసరమైతే 24గంటలైనా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం ముందుకు రావాలి.

మంత్రి రాజశేఖర్, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి

సొంత గనులు కేటాయించాలి



ఎన్నో ఏళ్లుగా ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తారని ఎదురుచూస్తున్నాం. ఈ ఏడాదైన సొంత గనులు కేటాయిస్తే ప్లాంట్ భవిష్యత్ బాగుంటుంది. సొంత గనులు, ప్లాంట్‌కు పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి.

ఎన్.రామారావు, సీఐటీయూ జాతీయ నాయకులు

లాభాల బాటలో పయనించేలా కృషి



ప్లాంట్‌కు ఉన్న నష్టాలను పూడ్చి పెట్టి లాభాల బాటలో పయనించే విధంగా ముందుకు సాగుతున్నాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యాలు కృషి చేయాలి. గడిచిన ఏడాది చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతాం.

డి.ఆదినారాయణ, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి

వీఎల్‌టీ చెల్లించని వారిపై ఉక్కుపాదం

గాజువాకలో 2,012 పన్ను చెల్లించని ఖాళీస్థలాల గుర్తింపు
211 స్థలాల్లో జీవీఎంసీ బోర్డుల ఏర్పాటు

గాజువాకటౌన్, డిసెంబర్ 31: వీఎల్‌టీ చెల్లించని స్థలయజమానులపై అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజువాక జోన్‌లో ఏళ్ల తరబడి పన్ను చెల్లించకుండా ఉన్న ఖాళీ స్థలాలపై రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించి సుమారు 2012స్థలాలను గుర్తించారు. ఈ స్థలాల్లో ఇప్పటికే 200కు పైగా జీవీఎంసీ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఖాళీ స్థలాలకు పన్ను చెల్లించకపోవడంతో ఈ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు స్థల యజమానులకు నోటీసులు కూడా జారీ చేసే చర్యలు చేపట్టారు. మరో పక్క జోనల్ పరిధిలో పన్ను చెల్లించని మొండి బకాయిదారులను వార్డుల వారీగా గుర్తించారు. ఇప్పటికే 400 మందికిపైగా మొండి బకాయిదారులకు నోటీసులు జారీచేశారు. అప్పటికీ చెల్లించని పక్షంలో నోటీసులు జారీచేసి ఆస్తులను జప్తు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇదిలావుండగా ఇప్పటికే వీఎల్‌టీ చెల్లించని కొంతమంది యజమానులు తమ స్థలాల్లో బోర్డులు చూసి జెడ్సీను సంప్రదించి వీఎల్‌టీ చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

గాజువాకటౌన్, డిసెంబర్ 31: పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు ఘనంగా నిర్వహించారు. వారం రోజుల క్రితం నుంచే యువత ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. అదే విధంగా పలు కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలు, వివిధ విద్యాసంస్థల్లో కేకులు కట్ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. పూల బొకేలు, స్వీట్ స్టాల్స్ వద్ద రద్దీ నెలకొంది.



గ్రీన్ సిటీ వైభవ వేంకటేశ్వర స్వామి

వైకుంఠ నారాయణునికి లక్ష తులసి పూజ

ఆటోనగర్/కూర్మన్నపాలెం, డిసెంబర్ 31: జీవీఎంసీ 60వ వార్డు చట్టివానిపాలెంలోని వైకుంఠ నారాయణ అవతార క్షేత్రంలో శ్రీకృష్ణ భగవానుడిని ఆదివారం బంగారు, వెండి ఆభరణాలతో, తులసి మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని పంచామృతాలు, పాలు, పెరుగు, తేనె, పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. పాశురాలు ఆలపించారు. గోదాదేవి చరిత్ర, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చట్టి బాబు, కొణతాల గోపి, తమ్మి నాయుడు, మొల్లి శ్రీనివాస రావు, భక్తులు పాల్గొన్నారు. 58వ వార్డు గ్రీన్‌సిటీలోని శ్రీదేవీ, భూదేవి సమేత వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే ఆలయానికి చేరుకున్న గ్రీన్‌సిటీ వాసులు స్వామిని దర్శించుకుని లక్ష తులసిపత్రాలతో పూజలు చేశారు. ప్రధాన అర్చకులు శ్రీధర్ స్వామి శిష్య బృందం పర్యవేక్షణలో బంగారు వెండి ఆభరణాలతో శ్రీవారిని అలంకరించారు. వీధులలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టరు బండి సురేష్‌కుమార్, పద్మజ, కృష్ణారావు, రాజ్యలక్ష్మి, చిన్న సురేష్, రమేష్, శాంతి, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, వెంకటరావు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు



విశాఖపట్నం: ఇక్కడి శిల్పారామంలో ఆదివారం ఏపీ భాషాసాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ నిర్వహించిన ఆనందలహరి నృత్యప్రదర్శన అలరించింది. సిద్దేంద్ర నృత్యకళాక్షేత్రం, వేదగాయత్రి సంగీతనృత్య కళాక్షేత్రం కళాకారులు నృత్యాలు ప్రదర్శించారు.

తీరంలో 'నూతన' సందడి

- హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సందడి చేసిన యువత
- ఆటపాటలతో ఒంటి గంట వరకు ఫుల్ జోష్


బీచ్ రోడ్డులో యువత సందడి


నూతన సంవత్సర వేడుకల అనంతరం ఇంటి ముఖం పడుతున్న సందర్శకులు


యువతకు పోలీసుల కౌన్సెలింగ్

సిరిపురం, డిసెంబర్ 31: కొత్త సంవత్సరం వేడుకలతో సాగరతీరం సరికొత్త కళను సంతరించుకుంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఔత్సాహికులతో బీచ్ రోడ్డు, ఇసుకతిన్నెలు కిటకిటలాడాయి. సాయంత్రం నుంచే బీచ్‌కి జనం రావడం ప్రారంభమయింది. పది గంటల సమయానికి బీచ్ రోడ్డు కిక్కిరిసిపోయింది. ఆటపాటలతో జనం కేరింతలు కొట్టారు. కుటుంబాలతో చాలా మంది తరలివచ్చారు. యువత ఉత్సాహానికి అవధుల్లేవు. ఎవరి దారిలో వారు ఎంజాయ్ చేసిన అనంతరం సరిగ్గా రాత్రి 12 గంటలకు 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ గొల్లుమన్నారు. ఈలలు, విజిల్స్, వింత శబ్దాల పరికరాలతో జోష్ సృష్టించారు. పలువురు ముందుగానే తెచ్చి సిద్ధం చేసిన కేక్‌లు కట్‌చేసి చుట్టుపక్కల వారికి పంపిణీ చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలాపుకొన్నారు. దీంతో బీచ్ రోడ్డు ఇరువైపులా సందడి నెలకొంది. బీచ్ రోడ్డులోని దుకాణాలు, అపార్ట్‌మెంట్లు ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో దర్శనమిచ్చాయి. కురుసుర సబ్‌మైరెన్ పక్కన ఈవెంట్ ను నిర్వహించారు. ఓపెన్ ఆడిటోరియంలో ఈవెంట్ జరగడం, హుషారైన పాటలను బయటకు విన్పిస్తుండటతో సందర్శకులు వాటిని వింటూ ఎంజాయ్ చేశారు. మొత్తమ్మీద నూతన సంవత్సర వేడుకలకు నగరవాసుల్లో యాభై శాతం మంది కేరాఫ్ బీచ్ అయిందన్నట్లు జన సందోహం కనిపించింది.

స్వతంత్రనగర్ కాలనీలో ఆదర్శ పార్కు

విశాఖపట్నం, డిసెంబర్ 31: జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని మధురవాడ స్వతంత్రనగర్ కాలనీలో ఉన్న పార్కును రూ.2.5 కోట్లతో ఆదర్శపార్కుగా తీర్చిదిద్దనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణతో కలిసి మంత్రి పార్కు స్థలాన్ని సందర్శించారు.జోన్‌వన్‌లో అద్భుతమైన పార్కుగా తయారుచేయడానికి అధికారులు నమూనాను సిద్ధం చేశారన్నారు. ఈ పార్కులో 3.5 ఎకరాల స్థలం ఉందని , ఇందులో యోగా హాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులతో పాటు పిల్లల ఆటపరికరాలు, పచ్చదనం పెంపొందిస్తామన్నారు. పనులకు శంకుస్థాపన చేసి ఆరునెలల్లో పూర్తి చేస్తామన్నారు.

ఉత్తమ కవులకు పురస్కారాలు

విశాఖపట్నం, డిసెంబర్ 31: భీమిలికి చెందిన రెయ్యి వీరాస్వామి స్మారక సంస్థ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు ఆదివారం పురస్కారాలు అందించారు. భీమిలి ఎన్జీవో హోంలో జరిగిన ఈ సమావేశానికి ఆలిండియా రేడియో అనౌన్సర్ బి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు ఉత్తమ పురస్కారాన్ని పొందిన ఎ.గోపీనాథరావును కవులు, రచయితలు వీరాస్వామి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి రూ.5వేల నగదు బహుమతి అందించారు అతనితో పాటు మరో ఎనిమిది మంది కవులను కూడా సన్మానించారు. అనంతరం ఆర్.సన్నీవిజయకృష్ణ రాసిన కవితా సంపుటిని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.సంస్థ అధ్యక్షుడు రెయ్యి ఆదినారాయణ, మండలాధ్యక్షురాలు వై.కృష్ణవేణి, జి.వి.అప్పారావు, ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

బండరాయి దొర్లిందో కొంప మునిగిందే

- తెన్నేటి పార్క్ ఎదుట వేలాడుతున్న మృత్యువు
- కైలాసగిరి పాదాల వద్ద పొంచి ఉన్న ప్రమాదం
- రోడ్డు అంచుల నుంచి జారిపడుతున్న చిన్న రాళ్లు
- భారీ వర్షం పడితే పెరుగుతున్న ప్రమాద స్థాయి
- ఏమీ జరగకముందే చర్యలు తీసుకుంటే ఉత్తమం

విశాలాక్షినగర్, డిసెంబర్ 31 : తెన్నేటిపార్క్ ఎదుట బీచ్ రోడ్డును ఆనుకుని ఉన్న కైలాసగిరి పాదాల వద్ద ప్రమాదం పొంచి ఉంది. బీచ్ రోడ్డు విస్తరణలో భాగంగా కైలాసగిరి నిట్టనిలువుగా తొలిచి రోడ్డుకు మార్గం ఏర్పాటు చేశారు. గతంలో బీచ్ రోడ్డు ప్రస్తుతం తెన్నేటిపార్క్‌లో వ్యూపార్క్ ఉన్న కొండను చుట్టుకుంటూ ఉండేది. దీనివల్ల ప్రయాణ ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని కైలాస గిరిని కొంతమేర తవ్వి రోడ్డు ఏర్పాటు చేశారు. పార్క్‌లో మిగిలిన కొండభాగాన్ని వ్యూపాయింట్‌గా మార్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా రోడ్డు నిర్మా ణం కోసం కొండ తవ్విన ప్రాంతం వద్ద ప్రస్తుతం ప్రమాదం పొంచి ఉంది. ఈ ప్రాంతం పెద్దపెద్ద బండరాళ్లతో నిండివుంది. పైగా కంకర మట్టి కావడంతో భారీ వర్షం కురిసినప్పుడల్లా ఈ ప్రాంతంలో కంకరమట్టి కరిగి రాళ్లు రోడ్డుపై పడుతున్నాయి. నిత్యం బీచ్ రోడ్డులో వందలాది వాహనాలు రాక పోకలు జరుపుతుం టాయి. ఈ ప్రాంతంలోనే కైలాస గిరి రోప్‌వే, కాస్త దూరంగా తెన్నేటి పార్క్ ఉండ డంతో పార్క్‌ను సందర్శించేవారు కొండపైకి వెళ్లేం దుకు రోప్ వద్దకు రోడ్డుపై నడుచుకుంటూ వస్తా రు. రోప్ వేలో కొండ దిగిన వారు పార్క్ సందర్శ నకు నడుచుకుంటూ వెళ్తారు. దీంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు నిత్యం ఈ రోడ్డులో రద్దీ ఉంటుంది.

ఆ తర్వాత కూడా పది గంటల వరకు జన, వాహన సంచారం ఉంటుంది. పైగా రాళ్లు పడే ప్రమాదం ఉన్నచోటే చిరు వ్యాపారాలు జోరుగా సాగుతుంటాయి. వందలాది మంది ఈ బండ్ల వద్ద ఏదో ఒకటి తింటూ కనిపిస్తుంటారు. అటువంటి రోడ్డుపై ఏదైనా పెద్ద బండరాయి దొర్లిపడితే పెను ప్రమాదమే జరిగే అవకాశం ఉంది. ప్రాణనష్టాన్ని కూడా అంచనా వేయలేకపోవచ్చు. ప్రస్తుతం అత్యవసర పరిస్థితి ఏమీ లేదన్న ఉద్దేశమో, మరో కారణమోగాని అటు వుడా అధికారులు, ఇటు జీవీఎంసీ అధికారులగాని ఈ ప్రమాదాన్ని గమనించడం లేదు. సందర్శక ప్రాంతం కావున ఏదైనా ఘటన జరిగితే జాతీయ స్థాయిలో పరువుపోయే ప్రమాదం ఉంది. అందువల్ల అధికారులు ఈ ప్రాంతాన్ని ఓసారి పరిశీలించి ప్రమాదరహితం చేసేందుకు ఏం చేయాలో అవసరమైన చర్యలు చేపడితే ముందే జాగ్రత్తపడినట్లవుతుంది. ఈ విషయంలో వారెలా స్పందిస్తారో వేచి చూడాలి.




కైలాగిరి పైనుంచి బండరాళ్లు పడుతున్నది ఈ ప్రాంతంలోనే

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

కనెక్టివిటీ రోడ్డు నిర్మించారు



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మధురవాడ రెవెన్యూనగర్‌లో 200 మీటర్ల కనెక్టవిటీ రోడ్డును జీవీఎంసీ వారు ఏర్పాటు చేశారు. కాలనీవాసులకు రహదారి సౌకర్యం కల్పించారు. కానీ రెవెన్యూ నగర్‌కు, మధురవాడ ప్రధాన రహదారికి కనెక్టవిటీ రోడ్డు లేక పోవడం వల్ల రెవెన్యూ నగర్ కాలనీ వాసులు మధురవాడకు రాక పోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని క్లిక్ పోస్ట్ శీర్షికన ఆంధ్రజ్యోతి లో వెలువడిన సమాచారానికి అధికారులు స్పందించారు. సమస్యను వెలుగులోనికి తెచ్చిన ఆంధ్రజ్యోతికి, సకాలంలో స్పందించిన జీవీఎంసీ అధికారులకు ధన్యవాదాలు

- సాయిప్రకాష్,
తిరునగరి, రెవెన్యూనగర్

గురుకుల ఉపాధ్యాయుల సంఘం డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, డిసెంబర్ 31: సీతమ్మధారలో గల స్వాతి ప్రమోటర్స్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర డైరీని స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆడివివరం గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కేబీబీ రావు, నగర కార్యనిర్వహణ కార్యదర్శి ఎన్.వెంకటరెడ్డి, స్వాతి ప్రమోటర్స్ డైరెక్టర్ టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న నిత్యాన్నదానానికి విరాళం

సింహాచలం,డిసెంబర్31: వరాహ లక్ష్మీనృసింహస్వామి నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన రామిశెట్టి శేషగిరిరావు దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఉదయం దేవస్థానం అధికారి రాఘవకుమార్‌కు అందజేశారు.

విశాఖ దక్షిణం నియోజకవర్గం

వన్‌టౌన్ - జగదాంబ సెంటర్ - జ్ఞానాపురం - డాబాగార్డెన్స్
అల్లిపురం - పూర్ణామార్కెట్ - మహారాణిపేట

ఎర్నిమాంబ ఆలయం కిటకిట



జ్ఞానాపురం, డిసెంబర్ 31: దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచి భక్తులు బారులుతీరారు. మధ్యాహ్నం వరకు రద్దీగా ఉంది.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నేడు నాలుగో జోన్‌లో గ్రీవెన్స్ రద్దు

జ్ఞానాపురం, డిసెంబర్ 31: జీవీఎంసీ నాలుగో జోన్ జోనల్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే రద్దు చేసినట్టు జోనల్ కమిషనర్ ఎస్.రమణ మూర్తి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

వన్‌టౌన్, డిసెంబర్ 31: వన్‌టౌన్‌లోని శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంత్యుత్సవాల్లో భాగంగా ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. పలు ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావుతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు

విశాఖపట్నం, డిసెంబర్ 31: ఇక్కడి శిల్పారామంలో ఆదివారం ఏపీ భాషాసాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ నిర్వహించిన ఆనందలహరి నృత్యప్రదర్శన అలరించింది. సిద్దేంద్ర నృత్యకళాక్షేత్రం, వేదగాయత్రి సంగీతనృత్య కళాక్షేత్రం కళాకారులు నృత్యాలు ప్రదర్శించారు.



విశాఖ ఉత్తరం
నియోజకవర్గం

అక్కయ్యపాలెం - కంచరపాలెం - సీతమ్మధార - మర్రిపాలెం - రైల్వే న్యూ కాలనీ - సీతంపేట - తాటిచెట్లపాలెం - మురళీనగర్ - మాధవధార

చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ

తాటిచెట్లపాలెం, డిసెంబర్31: నగర పరిధి 34వ వార్డులో ఆదివారం చంద్రన్న బీమా బాండ్లను టీడీపీ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రాజు లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ఎస్.నూకరాజు, ఎస్.కె.బాబ్జి, చంద్రశేఖర్, కారె బాబూరావు, ఎస్.లక్ష్మణరావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న బీమా బాండ్లు అందిస్తున్న వాసుపల్లి రాజు


కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న దుకాణాలు

కిటకిటలాడిన దుకాణాలు

మర్రిపాలెం, డిసెంబర్31: నూతన సంవత్సరం సందర్భంగా మర్రిపాలెంలో ఉన్న బేకరీలు, రంగులు అమ్మే దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. కేకులు కొనేందుకు బేకరీలవద్ద పెద్దసంఖ్యలో రావడంతో కిటకిటలాడాయి. రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు రంగుల కోసం మహిళలు పెద్ద ఎత్తున దుకాణాల వద్దకు చేరుకోవడంతో కిటకి టలాడాయి.

వృద్ధురాలి అదృశ్యం

సీతంపేట, డిసెంబర్ 31: ద్వారకా పోలీసు స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న వృద్ధురాలు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. సీతంపేట శాంతిపురంలో నివాసం ఉంటున్న డి.లక్ష్మి ఇంటి వద్దనే ఆమె తల్లి సింగవరపు సూరమ్మ (85) ఉంటోంది. ఈ నెల 26వ తేదీన ఎక్కడో చీరలు పంపిణీ చేస్తున్నారని తెలియడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాలేదు. దీంతో తన తల్లి కనిపించడం లేదని డి.లక్ష్మి ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఎస్ఐ అడపా సత్యారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి'


నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న సభ్యులు

తాటిచెట్లపాలెం, డిసెంబర్31: సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలని కంచరపాలెం ప్రాంత శిష్టకరణ సేవా సంఘం అధ్యక్షుడు జయతి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో సభ్యులందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్‌కే మహంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి హెచ్ఎస్ పాత్రో, కోశాధికారి బి.సిదేశ్వరరావు, జి.వి.రమణమూర్తి, కె.ఎస్.ఎ.పట్నాయక్‌తదితరులుపాల్గొన్నారు.

'జన్మభూమి మా ఊరు' జయప్రదం చేయండి

మాధవధార, డిసెంబర్ 31 : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ నగర అధికార ప్రతినిధి ససపల పాండురంగారావు పిలుపునిచ్చారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఆధ్వర్యంలో 39వ వార్డులోని మాధవధార పరిసర ప్రాంతాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు పప్పల రాజ్యం, బీజేపీ మహిళా నాయకురాలు ససపల రత్నకుమారి, తెలుగు మహిళలు పైడి పుణ్యవతి, ఎస్.రామలక్ష్మి, నగర నాయకులు మూల రాము, పేడాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోడి పుంజుల చోరీపై ఫిర్యాదు

చోరీతాటిచెట్లపాలెం, డిసెంబర్31: ఇంటి వద్ద ఉంచిన పది కోడి పుంజులు మాయమయ్యాయని మర్రిపాలెం మసీదు వీధికి చెందిన షేక్ సుభాన్ ఎయిర్‌పోర్టు క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

తాటిచెట్లపాలెం,డిసెంబర్31: మంచం మీద నిద్రిస్తున్న కంచరపాలెం అరుంధతి నగర్‌కు చెందిన చింతాడ సాంబమూర్తి (76) ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు తీవ్ర గాయమై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.హెచ్‌సీ ప్రసాదరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు భీమిలి సన్‌స్కూల్ విద్యార్థిని

భీమునిపట్నం, డిసెంబర్ 31: భీమిలి ది సన్ స్కూల్ విద్యార్థిని కొయ్య రేవతి జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో విశాఖ జిల్లా జట్టు తరఫున ఈమె గోల్ షూటర్‌గా పాల్గొని పది గోల్స్ వేసింది. దీంతో జనవరి 3న ఢిల్లీలో జరిగే నేషనల్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైందని ఆ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆమె ఢిల్లీ బయలుదేరుతున్న సందర్భంగా, ఆ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమెను అభినందించారు.

తీరంలో 'నూతన' సందడి

సిరిపురం, డిసెంబర్ 31: కొత్త సంవత్సరం వేడుకలతో సాగరతీరం సరికొత్త కళను సంతరించుకుంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఔత్సాహికులతో బీచ్ రోడ్డు, ఇసుకతిన్నెలు కిటకిటలాడాయి. సాయంత్రం నుంచే బీచ్‌కి జనం రావడం ప్రారంభమయింది. పది గంటల సమయానికి బీచ్ రోడ్డు కిక్కిరిసిపోయింది. ఆటపాటలతో జనం కేరింతలు కొట్టారు. కుటుంబాలతో చాలా మంది తరలివచ్చారు. యువత ఉత్సాహానికి అవధుల్లేవు. ఎవరి దారిలో వారు ఎంజాయ్ చేసిన అనంతరం సరిగ్గా రాత్రి 12 గంటలకు 'హ్యాపీ న్యూఇయర్' అంటూ గొల్లుమన్నారు. ఈలలు, విజిల్స్, వింత శబ్దాల పరికరాలతో జోష్ సృష్టించారు.

'మోటారు వాహన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గించాలి'

సీతంపేట, డిసెంబర్ 31: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంపై మోపుతున్న ఆర్థిక భారాలను ఆపాలని, పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను 50 శాతానికి తగ్గించాలని రాష్ట్ర లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు ఎం.జానకిరామిరెడ్డి కోరారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జిల్లా అఖిలపక్ష ఆటో మోటార్ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 894 గెజిటెడ్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, మోటారు వాహనాల ఎఫ్‌సీలపై రోజుకు రూ.50 పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ రౌండ్‌టేబుల్ ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సమావేశంలో ప్రైవేటు ఫైనాన్సర్స్ అసోసియేషన్ విశాఖ గౌరవ అధ్యక్షుడు ఎం.సి.రాజు, ఇ.వాసు,

గుంటూరి రామారాజు, వై.దుర్గ మల్లేశ్వరరావు, ఎ.శంకర్, ఎస్.కె. రెహమాన్, కె.తిరుపతిరావు, బి.చంద్రశేఖర్, పైడిరాజు, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పూర్వ విద్యార్థులతో పాటు కమిటీ చైర్మన్ ససపల బంగార్రాజు

పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాల భారీ ర్యాలీ

మాధవధార, డిసెంబర్ 31 : జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న జీవీఎంసీ మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని కమిటీ చైర్మన్ ససపల బంగార్రాజు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. 39వ వార్డులోని మాధవధార, సీతన్న గార్డెన్స్, వుడాకాలనీ, విద్యానగర్, శంకర్‌నగర్, మాన్యం, తెన్నేటినగర్, మురళీనగర్ కాలనీల మీదుగా బిర్లా కూడలిలో ఇంటింటికీ వెళ్లి 5,000 వేలకు పైగా కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు ససపల పాండురంగారావు,

గొండు అచ్యుతరావు, పేడాడ సత్యనారాయణ, కర్రి రాజేష్, ససపల రవికుమార్, సంబాల అప్పల నారాయణ, పూర్వ విద్యార్థినులు పైడి పుణ్యవతి, ససపల రత్నకుమారి, పప్పల రామరాజ్యం, ఎస్.సుమతి, ఎస్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

సీతంపేట, డిసెంబర్ 31: నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి అక్కయ్యపాలెం నందగిరినగర్‌లో నివాసం ఉంటున్న వ్యక్తి అదృశ్యమైనట్టు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. కాకి అప్పారావు (63) ఈ నెల 24వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో అప్పారావు కుమారుడు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పారావు ఆచూకీ తెలిసిన వారు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో నేరుగా లేదా 0891-2710695, 9440796012, 9393109364 ఫోను నంబర్లకు సమాచారం అందించాలని ఏఎస్ఐ బాషా కోరారు.

12న యువజన దినోత్సవం

మురళీనగర్ డిసెంబరు 31: స్థానిక ప్రశాంతి ఆధ్యాత్మిక పార్కులో జనవరి 12వ తేదీన యువజన దినోత్సవం నిర్వహించాలని విశాఖ వివేకానంద యువ మహా మండలి తీర్మానించింది.ఇందుకు సంబంధించి ఆదివారం పార్కులో నిర్వహించిన యువ మహామండలి సమావేశంలో శాశ్వత సలహాదారు ఎన్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలి ఆధ్వర్యంలో జరగనున్న ఈ యువజన దినోత్సవంలో సాయంత్రం 4గంటలకు యువచైతన్య ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

కార్యక్రమంలో యువ మహా మండలి అధ్యక్షుడు మునిస్వామి, కార్యదర్శి ఆర్.దేముడుబాబు, సంయుక్త కార్యదర్శి టి.అప్పలరాజు, సోమరాజు, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, కె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గ్రీటింగ్ కార్డుల తయారీలో ఉచిత శిక్షణ

అక్కయ్యపాలెం, డిసెంబర్ 31: బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎనభై అడుగుల రోడ్డులోని ఎన్‌టీ స్కూల్‌లో గ్రీటింగ్ కార్డుల తయారీపై విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చారు. నగరానికి చెందిన కార్టూనిస్ట్ హరివెంకట్ గ్రీటింగ్ కార్డుల తయారీలో మెలకువలు నేర్పించారు. 62 మంది విద్యార్థులు ఆకర్షణీయమైన గ్రీటింగ్ కార్డులు తయారు చేశారు. ఫౌండేషన్ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతి ఏడాది శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు పడాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు



మధురవాడ: ఇక్కడి శిల్పారామంలో ఆదివారం ఏపీ భాషాసాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ నిర్వహించిన ఆనందలహరి నృత్యప్రదర్శన అలరించింది.

పాఠశాల ప్రహరీపై నీతి బోధన

పెందుర్తి, డిసెంబర్ 31: మండలంలోని సరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడలపై నీతి వాఖ్యాలను రాసి విద్యార్థులను చైతన్య వంతులను చేస్తున్నారు. పాఠశాల గోడకు రంగులు అద్ది విద్య-బడి ఆవశ్యకతను తెలియపరిచేలా చిత్రాలు వేశారు. బొమ్మలతో రూపొందించిన సందేశాలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి.



ఇన్‌చార్జి జెడ్సీగా చుక్కా సత్యనారాయణ

వేపగుంట, డిసెంబరు 31: విశాఖపట్నం జోన్ 6 ఇన్‌చార్జి జెడ్సీగా చుక్కా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. వేపగుంట జోనల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేయనున్న జెడ్సీ నల్లి శివాజీ సమక్షంలో ఇన్‌చార్జి జెడ్సీగా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. తనకు ఏవిధంగా ఉద్యోగులు సహకారం అందించారో అదేవిధంగా ఇన్‌చార్జి జెడ్సీ సత్యనారాయణకు సహకరించి జన్మభూమి కార్యక్రమం విజయవంతం చేయాలని నల్లి శివాజీ కోరారు వివిధ అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

రేపటి నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం

ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు

సబ్బవరం,రూరల్, డిసెంబర్ 31: జనవరి 2 నుంచి జరగనున్న 'జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిషత్తు సమావేశమందిరంలో ఆదివారం ప్రజాప్రతినిధులు,అధికారులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీపీ కోరారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి జన్మభూమి విధివిధానాలను వివరించారు. 2న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుపై చర్చ జరగుతుందన్నారు. 3న ప్రజారోగ్యంపైన, 4న బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలపైన, 5న విద్యా, 6న గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, 7న సహజ వనరులు వినియోగం, 8న వ్యవసాయం, ఉద్యాన,పశు సంవర్ధక, మత్స శాఖలపైన, 9న విజన్ 2022, తదితర అంశాలపై చర్చలు, సమీక్షలు జరుగుతాయన్నారు. 11న ముగింపు కార్యక్రమం సందర్భంగా పలు సాస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జి.సత్యనారాయణ, ఎంపీడీవో బాబూరావు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, టీడీపీ నేతలు మిడతాడ మహాలక్ష్మీనాయుడు,శరగడం శంకరరావు, తమరాన బంగారునాయుడు,కోరాడ శ్రీను,రొంగలి దేముడు,పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ ఉమామహేశ్వరరావు

'జన్మభూమి-మా ఊరు' షెడ్యూల్

ఈనెల 2 నుంచి మండలంలో జరగనున్న 'జన్మభూమి -మా ఊరు' షెడ్యూలు ఈ విధంగా ఉంది. ఈనెల 2న ఆరిపాక, గొటివాడ, బంగారమ్మపాలెం, గాలిభీమవరం గ్రామాల్లో కార్యక్రమం జరుగుతుంది. 3న నల్లరేగులపాలెం, అమృతపురం, బాటజంగాలపాలెం, తవ్వవానిపాలెం, 4న గుల్లేపల్లి, నారపాడు, మలునాయుడుపాలెం, వంగలి, 5న ఎల్లుప్పి, టెక్కలిపాలెం, బోదువలస, ఆర్వీ అగ్రహారం, 6న అంతకాపల్లి, అసకపల్లి, అయ్యన్నపాలెం, పైడివాడఅగ్రహారం, 7న ఇరువాడ, గొల్లలపాలెం, మొగలిపురం, 10న సబ్బవరంలో కార్యక్రమాలు జరుగుతాయని ఎంపీడీవో బాబూరావు తెలిపారు. 8,9న గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, 11న మండల కేంద్ర జూనియర్ కళాశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

వేపగుంట: వేపగుంట 66, 67, 68, 69, 70, 71, 72వ వార్డులకు జన్మభూమి షెడ్యూల్ విడుదల చేశారు. జనవరి 2న 69వ వార్డు వేపగుంట హైస్కూల్‌లోను, 3న 67వ వార్డులో బాజీ జంక్షన్‌లోను, 5న 70వ వార్డులో పురుషోత్తపురం హైఫీల్డ్ స్కూల్‌లోను, 6న 66వ వార్డులో వెంకటాపురంలో, 7న జీవీఎంసీ నుంచి ఉదయం 6.30నుంచి 7.30వరకు 5 కే రన్, 8న పెందుర్తి జీవీఎంసీ కార్యాలయంలో, 9న 72వ వార్డు ప్రియదర్శిని కల్యాణ మండపం ఆడవివరంలోను, 10న 69వ వార్డు పార్ట్, 72వ వార్డు సింహపురి కాలనీ లేఅవుట్ పార్క్‌లో, 11న 68వ వార్డు గోపాలపట్నం పైడితల్లెమ్మ గుడి ఆవరణలో నిర్వహించనున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



సబ్బవరం,రూరల్, డిసెంబర్ 31: ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం పరిధిలోని ఆర్యభట్ట పాలిటెక్నిక్, ఆచార్య డీఎడ్, బీఈడీ కళాశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం నూతన సంవత్సర కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక వేడుకల్లో విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ముద్రించిన 2018 సంవత్సర కేలండర్‌ను కళాశాల ప్రిన్సిపాళ్లు రంగరాజు, సతీష్ ఆవిష్కరించారు.

బండారు వ్యాఖ్యలకు వైసీపీ నేతల ఖండన

పెందుర్తి, డిసెంబర్ 31: ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి వైసీపీ అధినేత జగన్‌ను విమర్శించే స్థాయి లేదని ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు.పెందుర్తిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి విమర్శించే స్థాయి బండారుకు లేదన్నారు, నాలుగుసార్లు ఎమ్మెల్యే ఒకసారి మంత్రిగా పని చేశానని చెప్పుకుంటున్న ఆయన తన స్థాయిని దిగజార్చుకునేలా భాష, మాటలు మానుకోవాలని పేర్కొన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్యే బండారుతో చర్చకు ఎక్కడైన సిద్ధమని మీరు సిద్ధమేనా అని ప్రశ్నించారు. తమ నాయకుల గురించి మరోసారి బండారు అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తే వైసీపీ నేతలు సహించరన్నారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ నక్కా కనకరాజు దాసరి రాజు, బొట్టు సన్యాసిరావు, ముమ్మన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పశ్చిమం నియోజకవర్గం

గోపాలపట్నం - ఎన్‌ఏడీ జంక్షన్ - మర్రిపాలెం - మల్కాపురం
సింధియా - శ్రీహరిపురం

సీఎం సహాయనిధి ధ్రువపత్రాలు అందజేత

ఎన్‌ఏడీ జంక్షన్, డిసెంబరు 31: నగర పరిధి 42వ వార్డు సాకేతపురం ప్రాంతానికి చెందిన కె.అమరావతి, రెడ్డి పార్వతి అనే ఇద్దరు లబ్ధిదారులకు వైద్యసేవల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి బాండ్‌లను బాధితులకు పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యసేవల కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.


బాధితులకు ధ్రువపత్రం అందజేస్తున్న గణబాబు

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

▸▸ నిషేధిత వస్తువుల విక్రయం

పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీహరిపురం, మల్కాపురం, కోరమాండల్ గేటు ప్రాంతాల్లో నిషేధిత వస్తువుల విక్రయం కొనసాగుతున్నది. ఖైనీ, గుట్కా, పాన్‌పరాగ్, డీలక్స్ వంటి వస్తువులు బ్రాండెడ్, వాటి నకిలీలు బహిరంగంగా విక్రయిస్తున్నారు. దాదాపుగా అన్ని పాన్ షాపుల్లోను వీటిని విక్రయిస్తున్నారు. నగరంలో వీటి అమ్మకాలు నిషేధించినప్పటికీ ఈ ప్రాంతంలో వీటి అమ్మకాలు కొనసాగుతున్నాయి.

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

డస్ట్‌బిన్‌లు లేక ఇబ్బందులు

▸▸ స్థలాభావంతో కొన్నిచోట్ల ఏర్పాటుకు జీవీఎంసీ వెనుకడుగు

▸▸ చిన్నపాటి డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేస్తే మేలు

గోపాలపట్నం, డిసెంబర్ 31: డస్ట్‌బిన్‌లు ఉన్నా రహదారిపై వాహన రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నదని డస్ట్‌బిన్‌లు ఏర్పాటు జరగకపోవడంతో పలు ప్రాంతాల్లో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నగర పరిధి 66, 68వ వార్డుల్లోని పలు వీధుల్లో డస్ట్‌బిన్‌ల సమస్య వెంటాడుతున్నది. ఇళ్లు, దుకాణాల వద్ద చెత్తలను ఆయా ప్రాంతాలకు దగ్గరలో ఉన్న చెత్తకుండీల వద్దకు తీసుకువెళ్లి స్థానికులు వేస్తుంటారు. డస్‌బిన్‌లు అందుబాటులో లేని ప్రాంతాలకు చెత్త తీసుకువెళ్లే పారిశుధ్య కార్మికులు చిన్నచిన్న తోపుడుబళ్ల సాయంతో చెత్తను తరలిస్తారు. అయితే కొన్ని ప్రాంతాల్లో డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయడానికి వీలులేకపోవడంతో స్థానికులు చెత్తను రహదార్లపైనే వేస్తున్నారు. గోపాలపట్నంలోని మేదరవీధి, జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో, కొత్తపాలెం గ్రామంలోని నాగేంద్రకాలనీ కూడలి వంటి పలు ప్రాంతాల్లో ఈ సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. స్థలాభావం కారణంగా పెద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేస్తే రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకపోవడంతో రహదారులపైనే చెత్త వేయడంతో ఈ చెత్తను తరలించే వరకూ ఇబ్బందులు తప్పడం లేదు.ఈ ఇబ్బంది నుంచి ఊరట కలగాలంటే రహదారిపై చెత్తకుప్పలు వేసే ప్రాంతాలను గుర్తించి ఇటీవల ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చిన్నపాటి డస్ట్‌బిన్‌లు లాంటివి ఈ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే స్థానికుల ఇబ్బంది తీరుతుందని కోరుతున్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు దృష్టిసారించి తగు చర్యలు చేపడితే బాగుటుందని అభిప్రాయపడుతున్నారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రోడ్డుపై వేసిన చెత్త

రేపటి నుంచి 'జన్మభూమి-మా ఊరు'

గోపాలపట్నం, డిసెంబర్ 31: పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 2 నుంచి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ నెల 2న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ 43వ వార్డు ఆర్పీపేటలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకూ 36వ వార్డు కంచరపాలెం మెట్టు వద్ద జరుగుతుంది. ఈ నెల 3న 67వ వార్డు బుచ్చిరాజుపాలెంలో జరుగుతుంది. ఈ నెల 4న 49వ వార్డు త్రినాధపురంలో జరుగుతుంది. ఈ నెల 5న 41వ వార్డులో తుమ్మడపాలెంలో జరగనుంది. ఈ నెల 6న 66వ వార్డు వెంకటాపురం గ్రామంలో జరుగుతుంది. ఈ నెల 7న 42వ వార్డు న్యూ కరాసా సాయిబాబా ఆలయం వద్ద జరుగుతుంది. ఈ నెల 8న 48వ వార్డు జనతాకాలనీ, దుర్గమ్మ ఆలయం వద్ద జరుగుతుంది. ఈ నెల 9న ఉదయం 45వ వార్డు ఏకేసీ కాలనీలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ జరుగుతుంది. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకూ వార్డు పరిధి జనతా కాలనీలో జరుగుతుంది. ఈ నెల 10న 47వ వార్డులో నక్కవానిపాలెంలో జరుగుతుంది. ఈ నెల 11న 68వ వార్డు ప్రశాంతినగర్‌లో జరుగుతుంది.

శిథిలావస్థలో రైతుబజారు స్టాళ్లు

గోపాలపట్నం, డిసెంబర్ 31: స్థానిక రైతుబజారులో రెండేళ్ల క్రితం నిర్మించిన స్టాళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. రైతుబజారులో స్టాళ్ల కొరత కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్న క్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారులు ఏడాదిన్నర క్రితం పది కొత్త స్టాళ్ల నిర్మాణం చేపట్టారు. అయితే సాధారణంగా నిర్మించే స్టాళ్ల కంటే విభిన్నంగా కొత్తస్టాళ్ల నిర్మాణం చేపట్టారు. చెట్లు చుట్టూ సిమెంట్ కోపింగ్ నిర్మాణం చేపట్టి వాటిపై ఐరెన్ రేకులతో స్టాళ్లు నిర్మాణం చేపట్టారు.అయితే నిర్మాణం చేపడుతున్న సమయంలోనే ఈ స్టాళ్లపై వర్తకులు పెదవివిరిచారు.

ఈ తరహా స్టాళ్లలో వర్షాకాలంలో వ్యాపారం చేయడం సాధ్యపడదని, అదే విధంగా కూరగాయలను స్టాళ్లలో నిల్వ చేయడం సాధ్యపడదని రైతులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఒకే చెట్టునీడలో ఇద్దరు వ్యాపారం చేయడం కూడా ఇబ్బంది ఎదురవుతుందని వర్తకులు ప్రారంభంలోనే చెప్పినా మార్కెటింగ్ శాఖ అధికారులు మాత్రం ఎంతమాత్రం వెనక్కితగ్గకుండా ఈ స్టాళ్ల నిర్మాణం చేపట్టారు. అయితే చెట్టును ఆనుకుని నిర్మించిన ఈ స్టాళ్లు చెట్టు గాలికి ఊగడం వలన శిథిలావస్థకు చేరాయి. ఇప్పటికే రెండు స్టాళ్లు శిథిలావస్థకు చేరాయి. వర్షాలు కురిస్తే మరితం శిథిలమయ్యే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి స్టాళ్ల నిర్మాణం చేపట్టకుండా అధికారులు దృష్టిసారిస్తే మంచిదని వర్తకులు అభిప్రాయపడుతున్నారు.


చెట్లు చుట్టూ నిర్మించిన స్టాల్

గురుకుల ఉపాధ్యాయులసంఘం డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్‌రెడ్డి

సీతమ్మధార, డిసెంబర్ 31: సీతమ్మధారలో గల స్వాతి ప్రమోటర్స్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర డైరీని స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆడివివరం గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కేబీబీ రావు, నగర కార్యనిర్వహణ కార్యదర్శి ఎన్.వెంకటరెడ్డి, స్వాతి ప్రమోటర్స్ డైరెక్టర్ టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు లేని రహదారితో ప్రమాదాలు


వెంకటాపురం ఐదు మదాల వద్ద నిర్మాణానికి నోచుకోని కల్వర్టు

గోపాలపట్నం, డిసెంబర్ 31: నగర పరిధి 66వ వార్డుకు చెందిన గ్రామాలను కలిపే వెంకటాపురం ఐదు మదాల మార్గంలో గల కల్వర్టు నిర్మాణానికి నోచుకోకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహన చోదకులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. వార్డు పరిధిలోని కొత్తపాలెం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు గోపాలపట్నం ప్రధాన రహదారికి చేరాలంటే కొత్తపాలెం అండర్‌పాత్‌వే నుంచి వెళ్లాల్సిందే. అయితే ఈ అండర్‌పాత్‌వే ఎత్తు తక్కువగా ఉండటంతో మినీ వ్యాన్‌లు మినహా ఎటువంటి భారీ వాహనాలు ఈ మార్గం నుంచి రాకపోకలు సాగించే వీలులేదు. దీంతో ఈ ప్రాంతాలకు చెందిన కొన్ని భారీ వాహనాలు వెంకటాపురం ఐదు మదాలా మార్గం మీదుగా రాకపోకలు సాగిస్తాయి. అయితే ఐదుమదాలకు సమీపంలో గల కల్వర్టు నిర్మాణం జరగకపోవడంతో ఈ కల్వర్టు వద్ద పైపులు ఏర్పాటు చేసి తాత్కాలికంగా రహదారి నిర్మాణం చేపట్టారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో తరచూ ఈ పైపులు పగిలి వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ మార్గంను అభివృద్ధి చేస్తే శివారు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు చాలా కాలంగా కోరుతున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం

▸▸ మంత్రి గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, డిసెంబర్ 31: సమాజమే దేవాలయం, పేదవాడే దేవుడు అని నమ్మిన నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ అదే సిద్ధాంతానికి కట్టుబడి మహానగరంలో పేదవాడికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పీఎంపాలెం వద్ద నుంచి జాతర మీదుగా రూ.98లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీకి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కొమ్మాది జంక్షన్ రిక్షాకాలనీలో రూ.28లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో చంద్రన్న బీమా పత్రాలను ఆయన అందజేశారు.


కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గంటా

ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ అగ్రపథంలో ఉందన్నారు. విశాఖలో టూరిజంపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే యుద్ధ విమానం, మ్యూజియం, హెలీటూరిజంకు మంచి స్పందన వస్తోందన్నారు. ఇక మన్యంలోని అరకు, బొర్రా గుహలు, లంబసింగికి పర్యాటకులు క్యూకడుతున్నారని, బసచేయడానికి గదులు సైతం దొరకని పరిస్థితి ఉందన్నారు. గతంలో జరిగిన 'ఇంటింటికి తెలుగుదేశం'లో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అందవలసిన వారి వివరాలు తెలుసుకున్నామని, అప్పుడు వచ్చిన వినతులన్ని జనవరి 2వతేదీ నుంచి జరగనున్న జన్మభూమిలో కార్యక్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. సమస్యలుంటే వార్డు అధ్యక్షుడు మన్యాలసోంబాబు దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, ఎస్ఈ కె.వేణుగోపాలరావు, జోన్-1 కమిషనర్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.